



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 20-6-2025 పేజీలు: 19


# యోగాంధ్రకు భారీ ఏర్పాట్లు



- 7295 బస్సులు,5 లక్షల మంది ప్రజలు
- సచివాలయం యూనిట్ గా బస్సుల తరలింపు
- 26 కి.మీ.మేర యోగా విన్యాసాలు చేసేలా ఏర్పాట్లు
- ప్రజల కోసం భారీగా ఆహారం,మంచినీటి ఏర్పాట్లు
- 4 వేల టాయిలెట్లతో స్వచ్ఛతకు ప్రాధాన్యత

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చే లక్షలాది మంది ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపడుతుంది ప్రభుత్వం...సుమారు ఐదు లక్షల మంది ప్రజలు తరలివస్తారని అంచనా ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు పురపాలక శాఖ మంత్రి నారాయణ..గురువారం ఉదయం నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు(యోగాంధ్ర)కార్యక్రమం విజయవంతం పై వరుస సమీక్షలు చేశారు మంత్రి...ముందుగా విశాఖపట్నం జిల్లా టీడీపీ కార్యాలయంలో సహచర మంత్రులతో కలిసి పార్టీ నేతలకు పలు అంశాలపై సూచనలు చేశారు...ఉదయం 6.30 కు కార్యక్రమం ప్రారంభం కానుండటం తో గం.5.30 లోపు ప్రజలంతా వారికి కేటాయించిన కంపార్ట్మెంట్ లకు చేరుకునేలా చూడాలని 5.45 గంటల తర్వాత ప్రజలను అనుమతించడంలో ఇబ్బందులు ఉంటాయని మంత్రి




స్పష్టం చేశారు..ప్రధాని భద్రతా కారణాల దృష్ట్యా కొంత ముందుగానే ప్రజలను అనుమతించరని తెలిపారు. ఆ తర్వాత ఏయూ కన్వెన్షన్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకున్న మంత్రి నారాయణ....రవాణా, ఫుడ్ కమిటీలోని సభ్యులతో సమావేశయ్యారు...ఒక్కో సచివాలయాన్ని ఒక యూనిట్ గా తీసుకుని ప్రజలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు..ప్రైవేట్ వాహనాలు,ఆటోలు కాకినాడ మొత్తం 7295 బస్సులను ప్రజల కోసం ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు..అయితే బస్సులను ఒకేసారి కాకుండా ట్రాఫిక్ కు తగినట్లుగా చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని (తరువాయి 2వ పేజీలో)

### 22 ప్రపంచ రికార్డుల లక్ష్యంగా

# విశాఖలో యోగా డే



- రెండు గిన్నిస్ రికార్డులు
- యోగా డీమ్డ్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఆలోచన
- యోగా డేలో పాల్గొనేందుకు 2 కోట్ల మంది నమోదు
- అమరావతిలో ప్రకటించిన సీఎం చంద్రబాబు

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :** విశాఖ వేదికగా ఈ నెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రెండు గిన్నీస్ రికార్డులు, మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగా డే కార్యక్రమాన్ని తలపెట్టామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని ప్రపంచం గుర్తించుకునేలా నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో గురువారం నిర్వహించిన (తరువాయి 2వ పేజీలో)

# ఉత్సాహంగా వాక్ థాన్



- యోగాంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలి
- మంత్రులు బాలవీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పిలుపు

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :**దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు ఈ నెల 21న విశాఖ వేదికగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో ప్రజలంతా స్వచ్ఛదంగా భాగస్వామ్యం కావాలని, సాగరతీరంలో సరికొత్త రికార్డు సృష్టించేందుకు సహకరించాలని రాష్ట్ర మంత్రులు డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, సవిత పిలుపునిచ్చారు. ఆయుష్ శాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీలో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. (తరువాయి 2వ పేజీలో)

# ముమ్మరంగా టికెట్ తనిఖీలు




- టికెట్ లేకుండా వందలాది మంది ప్రయాణం
- కొత్త వలస స్టేషన్‌లో రూ. 2 లక్షలు పెనాల్టీ వసూలు
- 330 కేసులు నమోదు చేసిన రైల్వే

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :** విశాఖ కొత్తవలస మధ్య టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న వందలాది మంది ప్రయాణీకులను రైల్వే తనిఖీ బృందాలు పట్టుకున్నాయి. వారి నుంచి రూ. 2 లక్షల జరిమానా విధించి వసూలు చేశారు. ఇటీవల కాలంలో రైల్వే ప్రయాణాలు విపరీతంగా పెరిగాయి. దీంతో ప్రయాణీకుల భద్రత, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని పెంపొందించడానికి వాల్తేర్ డివిజన్ ప్రత్యేక డ్రైవ్‌లను ప్రారంభించింది. రద్దీ నిర్వహణ, టికెట్ లేని ప్రయాణాన్ని తనిఖీ చేయడంలపై దృష్టి సారించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో దాదాపు వందలాది మంది టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్టు గుర్తించి నిర్ధారించారు. డివిజన్‌లోని ప్రధాన స్టేషన్లలో సజావుగా ప్రవేశం, క్యూయింగ్, విస్తృత (తరువాయి 2వ పేజీలో)

### డైలాగ్స్ కొడితే..

# సింగిల్ డిజిటే



- మేనిఫెస్టోపై చర్చకు రావాలని జగన్‌కు సవాల్
- రెడ్ బుక్కంటే అంత భయమెందుకో
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :** ఎన్నికల మేనిఫెస్టోపై దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. గురువారం ఆయన ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే 80శాతం పైగా తాము అమలు చేశామని, 80 శాతం హామీలను కూటమి నెరవేర్చలేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసినా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అయితే, వైసీపీ నాయకులు తప్పుడు పనులు చేస్తున్నారు కాబట్టే రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని గంటా కామెంట్స్ చేశారు. మాజీ సీఎం జగన్ వ్యవహార శైలి, భాష ఇంకా ఏ మాత్రం (తరువాయి 2వ పేజీలో)

సూర్య
www.suryaa.com
శుక్రవారం 20 జూన్ 2025

(మొదటి పేజీ తరువాయి)

## యోగాంధ్రకు భారీ ఏర్పాట్లు

సూచించారు...ఇక్కడి నుంచే సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు మంత్రి. ఆ తర్వాత విశాఖపట్నం పోలీస్ కమిషనర్ సంకబ్రత బాగ్చీ తో సమావేశమయ్యారు..పెద్ద ఎత్తున బస్సుల్లో ప్రజలు తరలి వస్తుండటంతో తగిన పార్కింగ్ ఏర్పాట్లు,ఒకేసారి బస్సులు వచ్చి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని సీపీ బాగ్చి కి సూచించారు...కార్యక్రమం ముగిసి తిరిగి వెళ్లేటప్పుడు కూడా బస్సులను ట్రాఫిక్ కు అనుగుణంగా పంపించాలని...రద్దీకి అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.అలాగే కార్యక్రమానికి హాజరవుతున్న వారికి ఆహారం,తాగునీరు,టాయిలెట్ ల ఏర్పాటుపైనా అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.మొత్తం 4 వేల టాయిలెట్ లను ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. మరోవైపు మంత్రులు పార్థసారథి,దుర్గేశ్,అధికారులతో కలిసి కంపార్ట్మెంట్ ఇన్చార్జిల మీటింగ్ కు మంత్రి నారాయణ హాజరయ్యారు.

## డైలాగ్స్ కొడితే.. సింగిల్ డిజిటే

మారలేదని, గంగమ్మ జాతర లాంటి డైలాగ్స్ కొడితే.. జగన్ పార్టీ 11 స్థానాలు నుంచి సింగిల్ డిజిట్‌కి పడిపోతుందని అన్నారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే రుషికొండ భవనాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. యోగ లాంటి మంచి కార్యక్రమాల్లో జగన్ పాల్గొనడని, కూటమి విజయోత్సవాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన వలన వాయిదా పడిరదని వివరించారు. ఈ విజయోత్సవాలు ఈ నెల 23న నిర్వహించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. అయితే జగన్ మాత్రం ఆ విజయోత్సవాలను తమకనుకూలంగా మలచుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి చీప్ ట్రిక్స్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

### గిన్నిస్ వరల్డ్ రికార్డ్..!

అంతర్జాతీయ యోగా దినోత్సవంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ, కేంద్ర యోగ మంత్రి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని, ఇది కచ్చితంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవుతుందని భావిస్తున్నామన్నారు. యోగా నిత్య జీవితంలో భాగం కావాలని సూచించారు. నిత్యం యోగా చేస్తే చాలా వరకు ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని, చరిత్రాత్మక ఘట్టానికి విశాఖ వేదిక అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్, అధికార యంత్రాంగం విశాఖలో ఉండి యోగ దినోత్సవం ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. యోగ దినోత్సవ వేడుకలలో లక్షలాదిమంది మంది భాగస్వామ్యం అవుతున్నారని, సచివాలయాన్ని యూనిట్ గా తీసుకొని రవాణా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడిరచారు. యోగ దినోత్సవ వేడుకలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గొప్ప సందేశం యోగ... ఇది జీవితంలో అంతా భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. భీమిలి నుంచి 70 వేల మంది ప్రజలు పాల్గొనడం అభినందనీయమన్నారు. రెడ్ బుక్ అంటే ధర్మాన్ని న్యాయన్ని ముందుకు తీసుకెళ్ళేదని, ప్రజాస్వామ్యంను గౌరవించేది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. సినిమా డైలాగుల్లా రఫా రఫా నరికేస్తా అని పిలుపు యిస్తారా... ఇలాంటి చీప్ ట్రిక్కులు చేస్తే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదు అని, నీవు భ్రమల నుంచి బయటకు రా...అంటూ మాజీ సీఎం జగన్ ఉద్దేశించి అన్నారు. కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టొద్దు. కమ్మ వారిపై కపట ప్రేమ చూపొద్దు...గత ఎన్నికల్లో శవ, అసత్య ప్రచారాలు నమ్ముకున్నారు. మళ్ళీ అదే ప్రచారాలు నమ్ముకుంటున్నారు. తెనాలిలో గూండాలు... రౌడీ లకు వత్తాసు పలుకుతున్నాడన్నారు. ఈ సమావేశంలో ఎం మల్లిఖార్జున్, కొమ్మలపాటి శ్రీధర్, గంటా రవితేజ, పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వాక్ థాన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. 2 కోట్ల మందికి రిజిస్ట్రేషన్ చేయించాలని లక్షించగా అతి కొద్దికాలంలోనే లక్ష్యాన్ని చేరుకున్నామని, యోగా ప్రజలకు అతి చేరువైందని చెప్పడానికి ఇదే నిదర్శమన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందని, ప్రతి రోజూ ఒక గంట యోగా చేయాలని సత్యకుమార్ యాదవ్ సూచించారు. ఆయూష్ సెక్రటరీ రాజేశ్ కొట్చా మాట్లాడుతూ యోగా వేడుకల్లో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సరికొత్త విజయం ద్వారా ప్రపంచానికి మంచి సందేశం ఇవ్వాలని సూచించారు. యోగాను ప్రజల జీవన విధానంలో భాగస్వామ్యం చేసేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. మూడు దశల్లో యోగాపై పోటీలు నిర్వహించామని, 25 లక్షల మందికి సర్టిఫికేట్లు జారీ చేశామన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 126 మంది విజేతలుగా నిలిచారని, వారంతా ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు ప్రధాన వేదికలో యోగాసనాలు వేస్తారని పేర్కొన్నారు. యోగాను ప్రజలకు చేరువ చేసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. యోగా వేడుకల సన్నాహాలు, విస్తృత ప్రచారంలో భాగంగా ఆయుష్ శాఖ, యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ థాన్ ఉత్సాహంగా సాగింది. ఏయూ కన్వెన్షన్ హాలు నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు సాగిన వాక్ థాన్ లో మంత్రులు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, యోగా అసోషియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారంతా విశ్వప్రియ ఫంక్షన్ హాలు ముందు భాగంలో ఉన్న యోగాంధ్ర వేదికలో యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో భాగంగా మంత్రులు, అధికారుల చేతుల మీదుగా యోగా అభ్యసకులకు టీషర్టులు పంపిణీ చేశారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మేయర్ పీలా శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారులు సురేష్ కుమార్, వీరపాండ్యన్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ప్రజా ప్రతినిధులు నరసింహా రెడ్డి, పరశు రామ్ రాజు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో యోగా డే




మీడియా సమావేశంలో మాట్లాడుతూ 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిముషాల పాటు సూర్య నమస్కారాలు చేస్తారని తెలిపారు. ఎక్కువ మంది ఒకే చోట చేయడం తో పాటు ఎక్కువ మంది ఒకే సారి సూర్య నమస్కారాలు చేసి రెండు గిన్నీస్ రికార్డులను సాధించడమే లక్ష్యం గా కార్యక్రమం జరుగుతుందన్నారు. విశాఖ లోని రామకృష్ణా బీచ్ నుంచి భోగాపురం వరకూ 26 కిలోమీటర్ల మేర విస్తృత ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. . ఆర్కే బీచ్ వేదికగా మొత్తం 3.19 లక్షల మంది ఒకే చోటు నుంచి యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. యోగా డే రోజున విశాఖ సహా రాష్ట్రంలోనూ, దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా 8 లక్షల ప్రాంతాల్లో ఒకేసారి ప్రజలు పాల్గొంటారని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ... “ యోగా డే లో పాల్గొనేందుకు 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటారని అనుకున్నాం. అంచనాలకు మించి 2.39 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మే 21 తేదీ నుంచి జూన్ 21 వరకూ నెల పాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాం. పర్యాటక ప్రాంతాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలతో పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ 15 వేల పైచిలుకు యోగా పోటీలు నిర్వహించాం . ఈ కార్యక్రమం నిర్వహణకు 5451 మంది మాస్టర్ ట్రైనర్లు వచ్చారు. నెల రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు యోగా కార్యక్రమాలకు సంబంధించి 1,05,58,299 మందికి సర్టిఫికేట్లు కూడా జారీ అయ్యాయి. యోగాలో పాల్గొనే వారందరికీ ఆధార్ తో అనుసంధానించి ప్రతీ ఒక్కరికి క్యూ ఆర్ కోడ్ జారీ చేశాం. యోగా చేసేందుకు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. యోగా కార్యక్రమం ప్రణాళికా ప్రకారం నిర్వహించేందుకు ఒక్కో కంపార్ట్ మెంట్ కు వెయ్యి మంది చొప్పున ఉండేలా 326 కంపార్ట్ మెంట్ లు సిద్ధం చేశాం. యోగా డే లో పాల్గొనే వారందరికీ 3.32 లక్షల టీ షర్టు లు , 5 లక్షల యోగా మ్యాట్ లు సిద్ధం చేశాం. అలాగే ఉదయం పూట కార్యక్రమం జరుగుతున్న రీత్యా టాయిలెట్ల కు కూడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరిగాయి. యోగా ఫర్ ఒన్ ఎర్త్ ఒన్ హెల్త్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 9 తరగతి నుంచి విద్యార్థులకు యోగా సిలబస్ చేర్చేలా కార్యాచరణ చేస్తాం. పాఠశాలల్లో వారానికి ఒకటీ రెండు సార్లు యోగా తరగతులు ఉండేలా ఆలోచన చేస్తున్నాం. యోగా డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటుపైనా ఆలోచన చేస్తున్నాం” అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిరచారు. జూన్ 21 తేదీ ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగా డే కార్యక్రమం జరుగుతుందని సీఎం వివరించారు.

## ముమ్మరంగా టికెట్ తనిఖీలు

తనిఖీలు నిర్వహించడం కోసం వాణిజ్య టికెట్ తనిఖీ సిబ్బంది, రైల్వే రక్షణ దళంతో కూడిన ఉమ్మడి బృందాలు ఏర్పడ్డాయి. కొత్తవలస స్టేషన్‌లో ప్రత్యేక తనిఖీగా అంబుష్ చెక్‌లో భాగంగా, టికెట్ లేని ప్రయాణం, సక్రమంగా లేని ప్రయాణం, బుక్ చేయని లగేజీ మొదల్కైన 330 కేసులను గుర్తించారు. ఈ తనిఖీల ఫలితంగా ఛార్జీలు, జరిమానా కింద దాదాపు రెండు లక్షల రూపాయల జరిమానా వసూలు చేశారు. ప్రయాణీకులు సురక్షితమైన ప్రయాణ పద్ధతులను పాటించాలని, చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను తీసుకెళ్లాలని, సౌకర్యవంతమైన టిక్కెట్ల కోసం సరైన క్యూలను నిర్వహించాలని మరియు రైళ్ల బోర్డింగ్ / దిగడాన్ని సులభతరం చేయాలని, క్యూఆర్ ఆధారిత సౌకర్యాలతో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించాలని, టికెట్ చెకింగ్ అథారిటీ డిమాండ్‌పై సరైన ఐడీ రుజువును చూపించాలని రైల్వే అధికారులు సూచించారు.

## నేడు...రేపు..చేపల వేట నిషేధం: డీఐజీ గోపీనాధ్

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగా డే కోసం రెండు రోజుల పాటు చేపల వేటను నిషేధించారు. ఈ మేరకు విశాఖపట్నం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలోని ఆర్.కే బీచ్‌కి రానున్నందున జూన్ 20, 21వ తేదీలలో సముద్రంలో చేపల వేట నిషేధించినట్టు ప్రకటించారు. బీచ్ ప్రాంతాల్లో దాదాపు 5 లక్షల మంది ప్రజలు గుమిగూడే అవకాశం ఉన్నందున ప్రజలు మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆ రెండు రోజుల పాటు బీచ్ రోడ్డులో ప్రయాణాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వొద్దని పోలీసులు సూచించారు.




## ఘాట్ రోడ్లలో భారీ వాహనాల నిషేధం : ఎస్పీ అమిత్ బర్ధర్



**అరకులోయ,జూన్19, మేజర్ న్యూస్:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఘాట్ రోడ్లలో భారీ వాహనాల రాకపోకలను నిషేధించినట్టు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు.జిల్లా కేంద్రం పాడేరు నుంచి ఆయన ఘాట్ రోడ్లలో భారీ వాహనాల రాకపోకలను నిలిపివేసినట్టు అన్ని పోలీస్ స్టేషన్లకు ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ మహానగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో అతి సులువుగా ఘాట్ రోడ్లలో ప్రయాణం జరగాలన్న ఉద్దేశంతో భారీ వాహనాలకు నిషేధం విధించినట్టు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీ గురువారం నుంచి 21వ తేదీ శనివారం వరకు వరుసగా మూడు రోజులపాటు ఈ మార్గంలో భారీ వాహనాల రాకపోకలు నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. జిల్లా నుంచి వేలాదిమంది ప్రభుత్వ అధికారులు,ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గిరిజనులు అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలి వెళ్తున్న దృష్ట్యా ఘాట్ రోడ్డు ప్రయాణం పై ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సూర్య నమస్కారాలు (యోగాసనాలు) చేపడుతున్న కారణంగా ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఘాట్ రోడ్లలో ప్రయాణం చేయనున్నట్టు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తమ ఆదేశాలను భారీ వాహనదారులు పాటించకుండా భే ఖాతరు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




# వికసిత భారత్ సంకల్ప సభలో పాల్గొన్న సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 19, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలం పి.ఎల్ పురం గ్రామంలో మరియు అచ్యుతాపురం మండలం దొప్పర్ల గ్రామం లో వికసిత భారత్ సంకల్ప సభ లో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతూ దేశంలో దశాబ్ద కాలం నాటి అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రస్తావించారు.దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వం పేదరికం బారి నుంచి అనేక మందిని బయటకు తీసుకు వచ్చేందుకు అనేక పథకాలను అమలు చేసింది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ముఖ్యంగా సాధికారత, మౌలిక సదుపాయాలు, సమగ్రతపై దృష్టి సారించింది అని పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్జ్వల యోజన, జన్ ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలు గృహనిర్మాణం, శుభ్రమైన వంట ఇంధనం, బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణకు ప్రాప్యతను మెరుగుపరిచె విధంగా డిబిటి, డిజిటల్ సమగ్రత, గ్రామీణ మౌలిక సదుపాయాల ప్రోత్సాహం పారదర్శకతతో చివరి వ్యక్తి వరకు ప్రయోజనాల చేకూరెలా జరిగింది అన్నారు. మన మహిళలు సింధూరం తుడిచేసిన శత్రువులుకు కేవలం కొన్ని రోజుల్లోనే సరైన సమాధానం ఆపరేషన్ సిందూర్ ద్వారా చెప్పిన నాయకుడు మన ప్రధాని నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు.ఒక్క సంవత్సరం లో దేశంలో ఏ జిల్లాలోని జరగని కీలకమైన అభివృద్ధి మన అనకాపల్లి జిల్లాలో మాత్రమే జరిగింది అని అనకాపల్లి జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.దేశం ప్రధానము తరువాతే ఏదయినా అని పేర్కొన్నారు.రాజ్యాంగ బద్ధమైన ఆర్టికల్ 370 రద్దు చేయడం లో భాగస్వామి అవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.వికసిత్ భారత్ 2047 కలను సాకారం చేసుకోవడానికి కృషి చేస్తామని ప్రజా జీవితంలో ఎల్లప్పుడూ నిజాయితీ పారదర్శకత పాటిస్తూ జాతి ప్రయోజనాల పట్ల తిరుగులేని నిబద్ధత వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.అదేవిదంగా దోప్పర్ల గ్రామం అభ్యర్ధన మేరకు కేవలం ఒక్క నెలలోనే ఎంపీ నిధులు నుండి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు ,జిల్లా అధ్యక్షులు ద్వారపూరెడ్డి పరమేశ్వర్ రావు ,బీవీఎస్ వర్మ ,యలమంచిలి మున్సిపాలిటీ చైర్మన్ పిల్ల రామ కుమారి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ నియామకం



**మునగపాక, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు సమక్షంలో మరియు రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ అబ్జర్వర్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఆళ్ల మంగరాజు,స్టేట్ కమిటీ నాయకులు ధూళి రంగనాయకులు,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీను మునగపాక మండల పార్టీ అధ్యక్షులు విజయ్ ఆధ్వర్యంలో ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం క్లస్టర్లు ఇన్చార్జిగా కాండ్రేగుల శంకర్రావుమునగపాక మండల ఐ టీడీపీ అధ్యక్షునిగా పెంటకోట శ్రీరామమూర్తి నియమించడం జరిగినది మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# విజయవంతంగా యోగాంధ్ర ట్రయల్ రన్

## పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన జిల్లా కలెక్టర్, శాసన మండలి సభ్యులు, యలమంచిలి, కాకినాడ సిటీ శాసన సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి , జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర ట్రయల్ రన్ విజయవంతంగా జరిగింది. గురువారం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆధ్వర్యంలో జిల్లా నుండి 10 బస్సులతో శాసన మండలి సభ్యులు మరియు ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, యలమంచిలి, కాకినాడ సిటీ శాసన సభ్యులు సుందరాపు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు (కొండబాబు ), జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు బస్సు లో ప్రయాణించారు. కలెక్టర్ అయినప్పటికీ విజయ క్రిష్ణన్ సాధారణ ఉద్యోగి లా పల్లె వెలుగు బస్సు లో అందరితో పాటు ప్రయాణించడం విశేషం. అనకాపల్లి నుండి ఎన్ ఏ డి కూడలి మీదుగా అడవివరం నుండి హనుమంతు వాక కూడలి నుండి నేరుగా మధురవాడ పీఎం పాలెం ఐ టి సెజ్ వద్ద ఉన్న ఎన్.వి.పి లా కాలేజ్ లో 28,000 మందికి, గ్రీన్ డేల్ స్కూల్ లో 5,000 మందికి, విఎంఆర్డిఏ లేఅవుట్ లో 17,000 మందికి, మొత్తం ఈ మూడు ప్రదేశాలలో 60,000 మంది యోగాసనాలు వేసే వేదికల వద్దకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ బస్సు లు అనకాపల్లి జాతీయ రహదారి నుండి ప్రయాణించి ఎన్ ఏ డి కూడలి మీదుగా అడవివరం నుండి హనుమంతు వాక కూడలి నుండి నేరుగా మధురవాడ ఐ టి సెజ్ వద్దకు చేరుకొని బస్సు ల రూట్ల ను, దిగే స్థలాలను, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. జిల్లా నుండి బయలుదేరి వెళ్ళే 1200 బస్సుల కోసం మధురవాడ పీఎం పాలెం ఐ టి సెజ్ వద్ద ఉన్న పనోరమ హిల్ ఏరియా, పాలమాంబ దేవాలయం ఏరియా, వి ఎం ఆర్డి ఏ లే అవుట్ సైట్, ఎం వి వి లే అవుట్ సైట్, ఇండస్ టవర్స్ లే అవుట్, హిల్ టాప్ ఏరియా, ఆదాని హిల్ ఏరియా 8 చోట్ల పార్కింగ్ కోసం కేటాయించారు. జిల్లాకు 37 కంపార్ట్మెంట్లు కేటాయించారు. ఒక కంపార్ట్మెంట్ లో 1300 మంది ఉండే విదంగా ఏర్పాటు చేశారు ప్రతి కంపార్ట్మెంట్ కు ఒక ఉన్నతాధికారి, పోలీస్ బందోబస్త్, ఒక ఇంచార్జ్ అధికారిని నియమించారు. బస్సు పై వారికీ కేటాయించిన కంపార్ట్మెంట్ నెంబర్ ను రాయడం వలన అది ఏ రూట్ లో ఉందొ తెలియజేయడానికి పోలీస్ అధికారులను నియమించారు. లైజన్ అధికారులు వారికి కేటాయించిన బ్లాక్ ల వద్దకు వెళ్లి పరిశీలించారు. అనకాపల్లి జిల్లా నుండి యోగాంధ్ర లో పాల్గొనే వారి వివరాలుపాఠశాల /కాలేజీ విద్యార్థులు :-27,215, ప్రజలు :- జిల్లాలో అన్ని మండలాల నుండి 2400/- (విద్యార్థులు మరియు ప్రజలకు సుమారు 1200 బస్సులు )కార్మికులు :- అచ్చుతాపురం, నక్కపల్లి, పరవాడ పరిశ్రమలలో మరియు ఫార్మా కంపెనీలలో పనిచేసే కార్మికులు-25,000/- (కంపెనీ వారే తన సొంత బస్సుల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు ).అనకాపల్లి జిల్లా 24 మండలాల నుంచి విశాఖ, పీఎం పాలెం, ఎన్.వి.పి లా కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన 37 కంపార్టుమెంట్లలో ప్రజలు యోగాంధ్రకు బస్సుల ద్వారా చేరుకోనున్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు, బస్సులు కింది మార్గాల్లో ప్రయాణించాలని జిల్లా కలెక్టర్. విజయ క్రిష్ణన్ తెలిపారు.బస్సు రూట్ల వివరాలు.

**రూట్ - 1:మండలాలు:** అనకాపల్లి, వి.మాడుగుల, చీడికాడ, కె.కోటపాడు, చోడవరం, దేవరపల్లి, బుచ్చయ్యపేట, రోలుగుంట, రావికమతం, సబ్బవరం మండలాలకు చెందిన బస్సుల ప్రయాణ మార్గం: చిన్నయ్యపాలెం జంక్షన్ , సబ్బవరం , పెందుర్తి , గండిగుండం, శోంట్యాం అండర్ బ్రిడ్జి, అడవివరం, హనుమంతవాక, లా కాలేజ్, ఐటి సెజ్ దారిలో ప్రయాణించాలి. **రూట్ - 2:మండలాలు:** పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, ఎలమంచిలి, కసింకోట, మునగపాక, కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన బస్సుల ప్రయాణ మార్గం: నేషనల్ హైవే, తాళ్లపాలెం జంక్షన్, కసింకోట, జలగల మధుం, సబ్బవరం, పెందుర్తి, గండిగుండం, శోంట్యాం అండర్ బ్రిడ్జి, అడవివరం ? హనుమంతవాక, లా కాలేజ్, ఐటి సెజ్. **రూట్ - 3మండలాలు:** రాంబిల్లి, అచ్యుతాపురం, పరవాడ మండలాల ఇండస్ట్రియల్ & విద్యార్థుల బస్సులు,ప్రయాణ మార్గం: లంకెలపాలెం, గాజువాక, ఎన్ఏడి, గోపాలపట్నం, సింహాచలం, అడవివరం, హనుమంతవాక, లా కాలేజ, ఐటి సెజ్ (మరియు స్టీల్ ప్లాంట్, కూర్మన్నపాలెం, గాజువాక).

# యోగా పోటీల్లో జిల్లాకు ఆరు బహుమతులు

## జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చిన విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని గుంటుపల్లి వద్దనున్న డాన్ బాస్కో స్కూల్ లో ఈనెల 16, 17వ తేదీన నిర్వహించిన యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో 13 విభాగాల్లో 06 స్థానాల్లో మూడు ప్రథమ, రెండు ద్వితీయ, ఒక తృతీయ స్థానాలను సాధించి జిల్లాకు అపూర్వమైన గుర్తింపు తెచ్చిన విజేతలను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అభినందించారు. 19 - 35 ఏళ్ల వయసుగల వారి మధ్య జరిగిన పోటీల్లో యోగ స్లోగన్ లో ద్వితీయ స్థానం సాధించిన అలేఖ్య, అలాగే యోగ పోస్టర్లో తృతీయ స్థానం సాధించారు, యోగ క్విజ్ పోటీలో డి.ప్రియాంక 10- 18 సంవత్సరాల వయసులో సాధించారు , అలాగే యోగా పెయింటింగ్ లో షితేజ మొదటి బహుమతి సాధించారు,యోగ పోస్టర్లో పి భవిత ద్వితీయ స్థానం సాధించారు, మరియు 35 సంవత్సరాల పైబడిన సింగర్ నైస్డ్ గ్రూప్ ఈవెంట్ లో మొదటి బహుమతి సాధించినారు, మొత్తంగా అనకాపల్లి జిల్లా మూడు ప్రథమ స్థానాలు , రెండు ద్వితీయ బహుమతులు , ఒక తృతీయ బహుమతి సాధించారాని జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి ఎల్ వెంకటరమణ తెలిపారు. జిల్లా నుంచి వెళ్లి రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభ చూపించి బహుమతులు పొందిన విజేతలకు విజయవాడలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. వీరందరినీ మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీసా ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్కరిని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, డి ఆర్ వో సత్యనారాయణ రావు విజేతలను అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుంచి ప్రత్యేక బస్సులో జిల్లా విజేతులను తీసుకుని వెళ్లి విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి సదుపాయాలు కల్పిస్తూ జిల్లా క్రీడాల శాఖ అధికారి ఎల్ వెంకటరమణ అండగా ఉన్నారు.

# అల్లూరు జిల్లా నుండి యోగాంధ్రాకు 500 బస్సులు



సిఐ పి.వెంకటరమణ

**కొయ్యూరు, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఘాట్ రోడ్డు మీదుగా యోగా ఆంధ్రా కార్యక్రమానికి విశాఖపట్నం వెళుతున్న బస్సులకు అంతరాయం కలగ కుండా ముందు జాగ్రత్త చర్యగా ఘాట్ రోడ్డుపై భారీ వాహనాల రాకపోకలను నిలుపుదల చేసినట్లు కొయ్యూరు సీఐ పీ.వీ .రమణ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎస్పీ అమిత్ భర్ధర్ ఆదేశాల మేరకు ముందు జాగ్రత్త చర్య చేపట్టినట్టు సిఐ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు, చింతపల్లి, పాడేరు, అరకు నుండి యోగేంద్ర కార్యక్రమానికి విశాఖపట్నం వెళ్లేందుకు 500 బస్సులు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఘాట్ రోడ్డు మీదుగా ప్రయాణం చేస్తున్న బస్సులకు అంతరాయం కలవకుండా ముందు జాగ్రత్త చర్యగా 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి 21వ తేదీ వరకు ఘాట్ రోడ్ మీదుగా భారీ వాహనాల రాకపోకలను నిలుపుదల చేశారు. కారణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కొయ్యూరు సీఐ పి .వెంకటరమణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

### టీడీపీ హయాంలోనే

# 106 గురుకులాల స్థాపన

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**నెల్లిమర్ల, జూన్ 19, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గురుకుల విద్యాలయాలను ప్రారంభించింది టిడిపి హయాంలోనే అని, 106 గురుకుల పాఠశాలను ప్రారంభించామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్, సవిత అన్నారు. నెల్లిమర్ల పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల, పాఠశాలను గురువారం ఆమె స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తో కలిసి సందర్శించారు. సిబ్బంది, విద్యార్థులతో వేరు వేరుగా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ బిసి గురుకులాలను దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థాపించారని చెప్పారు. సిఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహిళల పక్షపాతి అని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం అందరికీ మంజూరు చేశామని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి విద్యార్థులంతా ప్రతి రోజూ యోగా సాధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులకు దగ్గరగా ఉంటూ అనుకూలమైన బోధన అందించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు అదనపు భవనాలు కావాలని ప్రిన్సిపాల్ కెబిబి రావు మంత్రి కి విన్నవించారు. అలాగే ప్రధాన రహదారి నుంచి గురుకులానికి విచ్చేసే మట్టి రోడ్డును సిసి రోడ్డు గా అభివృద్ధి చేయాలని కోరారు. స్పందించిన మంత్రి సవిత సిఎం చంద్రబాబుతో మాట్లాడి భవనాలను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సవరమ్మ, డిటి భవ్యశ్రీ, ఎం ఈఓ సూర్యనారాయణ మూర్తి, నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, జనసేన పార్టీ నాయకులు అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, కరుమజ్జి గోవింద్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చందక గోవింద్ తదితరులు పాల్గొన్నారు. మంత్రి రాక సందర్భంగా గురుకులానికి చెందిన విద్యార్థులు యోగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ యోగ భంగిమ మంత్రి, ఎమ్మెల్యే తో పాటు అధికారులను ఆకట్టుకుంది. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన సూర్య నమస్కారాలు అందరిని అలరించాయి. చిన్నారులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ ప్రోజెక్ట్ లను మంత్రి సందర్శించి ప్రసంగించారు. పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే తో కలిసి మంత్రి మొక్కులు నాటారు. నెల్లిమర్ల పట్టణంలోని బిసి గురుకులం సందర్శనకు విచ్చేసిన మంత్రి ఎస్. సవిత కార్యక్రమాన్ని టిడిపి నేతలు బాయ్ కాట్ చేశారు. నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన నాయకులు ఎవరూ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ బూర్లె శ్రీధర్, జనసేన, బిజెపీ నాయకులు మాత్రమే పాల్గొన్నారు. గత మూడు నెలలుగా ప్రభుత్వ కార్యక్రమాలకు నెల్లిమర్ల టిడిపి నాయకులు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. టిడిపి నేతలు గైర్హాజరు పై బిజెపి, జనసేన నాయకులు గుస గుసలు ఆడుకోవడం కనిపించింది.




## పూల్ బాగ్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఉన్న రోడ్లు మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి జూన్ 19: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రాజా కాలేజ్, ఫూల్ బాగ్ జంక్షన్ వరకు రోడ్డు పలుచోట్ల గుంతలు పూడ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఆదేశించారు. ఈ మేరకు గురువారం రాత్రి ఎమ్మెల్యే బేబినాయన మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ తో కలిసి పూల్ బాగ్ రోడ్డు ఏరియాలో ఏర్పడిన గుంతలను పరిశీలించారు. వీటి వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న విషయం తెలుసుకున్నారు. అనంతరం బేబినాయన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడి తక్షణమే మరమ్మత్తులకు కావలసిన ప్రతిపాదన తయారుచేసి, పనులను చేపట్టమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, అధికారి పార్టీ ప్రతినిధి అల్లాడ భాస్కరరావు పలువురు ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం సిద్ధిస్తుంది



**మెరకముడిదా, జూన్ 19, మేజర్ న్యూస్:** యోగా ద్వారానే ఆరోగ్యం సిద్ధిస్తుందని చినబంటుపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు తెలియజేశారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా చినబంటుపల్లి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో యోగా కార్యక్రమం గురువారం పెద్ద ఎత్తున చేపట్టారు. జూన్ 21వ తేదీన జరగబోయే యోగ కార్యక్రమం సంబంధించి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల చినబంటుపల్లి లో విద్యార్థిని, విద్యార్థులకు అభ్యసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు యస్ జి టి బి. శ్రీదేవి ఆధ్వర్యంలో జరుపబడ్డాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు మాట్లాడుతూ యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం వంటి కార్యక్రమాలు పట్ల అవగాహన పెంచడం ఈ రోజు లక్ష్యం గా తీసుకున్నామన్నారు. “యోగం” అనే పదం సంస్కృత మూలం “యుజ్” నుండి వచ్చిందన్నారు. దీని అర్థం “చేరడం,” “కలయిక”, లేదా “ఏకం చేయడం” లేదా “మనస్సు – శరీరం” లేదా “ఆలోచనలు – చర్యలు” లేదా “సంయమనం– సంతృప్తి” లేదా “మానవులు – ప్రకృతి” మధ్య సామరస్యాన్ని యోగా ప్రతిబింబించడమేనని అన్నారు. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని ,శ్వాస వ్యాయామాలు కూడా ఉంటాయన్నారు. యోగా కార్య క్రమాలు అనేవి ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడానికి సహాయపడుతాయని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు తో పాటు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు యస్. రఘురాజు, జి. అప్పలనాయుడు, కె. సూర్యకుమారి పాల్గొన్నారు.

## మంత్రి సవితకు నిరసన సెగ

### తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంత్రికి వినతి



**నెల్లిమర్ల,జూన్ 19, మేజర్ న్యూస్:** రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితకు నెల్లిమర్ల పట్టణ మహిళల నిరసన సెగ తగిలింది. స్థానిక బిసి సంక్షేమ గురుకులాన్ని సందర్శించేందుకు గురువారం విచ్చేసిన మంత్రి కాన్వాయ్ ను పట్టానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో స్థానిక పంప్ హౌస్ వద్ద అడ్డగించారు. గత నెల రోజులుగా పట్టణానికి తాగునీరు సరఫరా నిలిచి పోయిందని మంత్రి వద్ద మహిళలు వాపోయారు. గుక్కెడు నీటి కోసం అల్లాడి పోతున్నామని, తమ సమస్యను పట్టించుకునే నాథుడే లేడని అవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ సమస్యపై స్పందించి త్రాగునీరు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కి మహిళలు విన్నవించారు. గురుకులం సందర్శన అనంతరం పట్టణం గుండా వెళుతున్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని రామతీర్థం జంక్షన్ లో మహిళలు అడ్డగించారు. తాగునీరు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులతో మాట్లాడి తాగునీరు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మున్సిపల్ అధికారులు, సిబ్బందితో చైర్మన్ శరత్ సమీక్ష సమావేశం



**బొబ్బిలి, జూన్ 19: మేజర్ న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం కార్యాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీలు మరియు అందరూ వెల్ఫేర్ సెక్రటరీలతో గురువారం మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం స్కీం నిమిత్తం అబ్ధిదారులకు సహాయం చేయు నిమిత్తం పైన పేర్కొన్న సెక్రటరీలు అందరూ ప్రతీ రోజు తమ తమ సచివాలయ కార్యాలయ పనివేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అలాగే తల్లికి వందనం స్కీం రాని లబ్ధిదారులకు ఎందుకు రాలేదో అందుకు తగిన కారణములను లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా వివరించాలని, ఈ స్కీం విషయమై ప్రజలకు ఎలాంటి సందేహములు ఉన్నయెడల వాటిని ఎప్పటికప్పుడు నివృత్తి చేయవలసినదిగా తెలిపారు. అలాగే అర్హత ఉండి కూడా స్కీం రాని వారు ఉంటే అలాంటి లబ్ధిదారుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి అందలకు సంబంధించిన గ్రీవెన్స్ ను ఆన్లైన్ నందు అప్ డేషన్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమములో పాటు కమీషనరు ఎల్ రామలక్ష్మి, మేనేజరు రాఘవాచార్యులు పాల్గొన్నారు.

## బాడంగి మండల వ్యవసాయాధికారిగా సూర్య ప్రకాష్ బాధ్యతల స్వీకరణ



**బాడంగి, జూన్ 19 (మేజర్ న్యూస్):** బాడంగి మండల వ్యవసాయాధికారిగా గొడ్ల సూర్య ప్రకాష్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పాడేరు జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన ఆయన, ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా బాడంగి మండలానికి నియమితులయ్యారు ఇదివరకు బాడంగి మండల వ్యవసాయాధికారిగా విధులు నిర్వహించిన కె. శిరీష ఇటీవల సాలూరు మండల వ్యవసాయాధికారిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలను సకాలంలో అందజేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రైతుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించి అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు అందిస్తూ, రైతుల అభ్యున్నతికి నూతన మార్గాలను అన్వేషించనున్నట్లు ఆయన తెలిపారు.




## రేషన్‌తో గిరిజనులకు కష్టాలు



**మెలియాపుట్టి, జూన్ 19, మేజర్‌న్యూస్:** రేషన్ పంపిణీ వాహనాలను కూటమి ప్రభుత్వం నిలిపివేయడంతో గిరిజన గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాతపట్నం నియోజకవర్గం వైసీపీ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలం చందనగిరి గిరిజన గ్రామాన్ని సందర్శించారు. ఎత్తయిన కొండలలో గిరిజనుల కష్టాలను నేరుగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. చందనగిరి గిరిజనులు సుమారు 7 కిలోమీటర్లు నడిచి నేల బొంతు రేషన్ డీలర్ దగ్గర బియ్యం తీసుకొని అక్కడే తెలిసిన వారి ఇళ్లల్లో ఉంచి రోజు కాలి నడకన ఇంటికి బియ్యం తీసుకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలలో ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించామని అన్నారు. గిరిజన గ్రామాల ప్రజల ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించాలన్నారు.గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, వారి హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. గిరిజనులు రేషన్ తెచ్చుకోవడానికి పడుతున్న ఇబ్బందులను బాధగా ఉందన్నారు. ఆమెతో పాటు ఎంపీపీ ప్రతినిధి బై పోతు ఉదయ్ కుమార్, వైస్ ఎంపీపీ ఎస్ ఆది నాయుడు, పోలాకి జై ముని రావు, కరణం శశి భూసన్ రెడ్డి,అలికాన మాధవరావు, ఎస్ .జంగమయ్య,పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే
## కూటమి ప్రభుత్వ ధ్యేయం

**పలాస, జూన్ 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని,ఎక్కువ మంది విద్యార్థులను బడులలో చేర్చుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ ఎంపిపి స్కూల్ ఈ ఏడాది నుంచి అప్ గ్రేడ్ అయ్యి హైస్కూల్ గా మారిన సందర్భంగా గురువారం హైస్కూల్ మొదటి అడ్మిషన్లను ఆమె ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, ఏక రూపు దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, పిల్లలకు పుస్తకాలు, బట్టలు,షూష్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు పిల్లల తల్లుల ఖాతాకు 13 వేల రూపాయలు అర్థిక సహాయం కింద అందించడం జరుగుతుందన్నారు. కార్పోరేట్ స్కూల్స్ మాయమాటలకు మోసపోయి ఆయా స్కూల్స్ లో చేర్పించి తల్లిదండ్రులు అప్పులపాలు కావద్దని,నాణ్యమైన విద్య, ఆహారం ప్రభుత్వ పాఠశాలలోనే దొరుకుతుందని దీనిని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు.బడిబయట ఉన్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని ఎమ్మెల్యే శిరీష సూచించారు. ఆదరణ కిట్లు పంపిణీ.. అర్హులైన లబ్దిదారులకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం మహిళా సమైఖ్య కేంద్రం వద్ద ఆదరణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన బిసి కుటుంబాలకు ఆదరణ పథకం ద్వారా లబ్దిదారులకు ఉపయోగకరమైన వివిద రకాల వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని వీటిని ఆయా వృత్తుల వారు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాస్, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్,పలాస, వజ్రపుకొత్తూరు ఎంపిడిఓలు కె.వసంతకుమార్, ఎన్.రమేష్ నాయుడు పాఠశాల హెచ్ఎం, స్కూల కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకోవాలి

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగ ప్రతి ఒక్కరి ధైనందన జీవితంలో భాగం కావాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 21న ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న యోగా దినోత్సవంలో ఏర్పాటులను ఆయన గురువారం పరిశీలించారు. జిల్లాకు కేటాయించిన బ్లాక్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. యోగా దినోత్సవ రోజున చేపట్టబోయే యోగాసనాలపై శిక్షణ తీసుకుంటున్న మహిళలను పలకరించి పలు సూచనలు చేశారు. యోగాతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జెసి ఫార్మన్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి, సుడా చైర్మన్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో మోడీ పాల్గొనే కార్యక్రమానికి
## జిల్లా నుంచి 20 వేల మంది



**శ్రీకాకుళం/ విశాఖపట్నం, జూన్ 19 , మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్నంలో ప్రధాని మోదీ హాజరయ్యే 'యోగాంధ్ర 2025' కార్యక్రమానికి జిల్లా నుంచి 20 వేల మందిని తరలించేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో 430కి పైగా బస్సులు కేటాయించగా, బుధవారం ఆయా బస్సుల ఇన్చార్జులు, స్థానిక శాసనసభ్యులు, ఇతర ముఖ్య అధికార గణంతో కలసి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ట్రయల్ రన్ నిర్వహించారు. బస్సులు విశాఖ సరిహద్దు బోయపాలెం చేరుకునే సమయంలో అక్కడి పోలీసు బలగాలు జిల్లా బృందాన్ని స్వాగతించనున్నాయి. బస్సుల్లో ప్రయాణించే ప్రతి బృందానికి బాధ్యత వహించే ఇన్‌చార్జులను కలెక్టర్ స్వయంగా ఎంపిక చేశారు. బస్సులు, పార్కింగ్ ప్రాంతాలు, వేదికల వరకూ రాకపోకల ఏర్పాట్లు, పాల్గొనేవారికి అందించే అల్పాహారం, టీ-షర్టులు, మ్యాట్లు, వాటర్ ప్యాకెట్లు, మరుగుదొడ్ల లొకేషన్లను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా ప్రజా ప్రతినిధులతో కలిసి తుది పరిశీలన చేశారు. వేదికలో సీ-16 బ్లాక్ నుంచి మొత్తం 24 బ్లాక్‌లను భీమిలి బీచ్ రోడ్ లో జిల్లాకు కేటాయించినట్టు సమాచారం. బస్సుల్లో అందించే అల్పాహారాన్ని ఏ ప్రాంతంలో పొందుపరచాలి, ప్రదేశాల వద్ద ఉన్న సహాయకుల సమన్వయం ఎలా ఉండాలి, ట్రాఫిక్, వైద్యం, తాగునీటి వంటి విభాగాల సమీకరణపై పూర్తిస్థాయిలో పునరాలోచనలు జరిగాయి. అనుభవజ్ఞులైన అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మంగా సమీక్షిస్తూ యోగాంధ్రను విజయవంతం చేయాలన్న పట్టుదలతో పనిచేస్తున్నారని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ట్రయల్ రన్‌కి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యులు గొండు శంకర్, నడుకుదుటి ఈశ్వరరావు, కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ తదితరులు హాజరయ్యారు.

## మిగిలిన గురుకుల సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం



**శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్:** జిల్లాలో గల అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6, 7, 8 9 ఓ తరగతిలో మిగిలియున్న సీట్ల అడ్మిషన్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకుల సమన్వయకర్త గ్రేస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 19 నుండి జిల్లాలో గల 8 పాఠశాలలో ఈ దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థి/విద్యార్థినులకు జిల్లా వ్యాప్తంగా బాలురుకు దుప్పలవలస, బాలికలకు ఎచ్చెర్లలో 25 జూన్, బుధవారం నాడు ఉదయం 10.00 గంటల నుండి 11.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు. %బాజ, బా, దీజ% వెనుకబడిన వర్గాల విద్యార్థి/విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు. ఇతర వివరములకు ఈ దిగువ తెలియజేసిన నెంబర్ 8 ఫోన్ చేసి 9701736862/9000314209 సమాచారం పొందగలరు.

## అనధికార నిర్మాణాల జోరు..!



**నరసన్నపేట, జూన్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో అక్రమ కట్టడాలకు అడ్డు లేకుండాపోతుంది. గత కొన్నాళ్లుగా ఎటువంటి అనుమతులు లేని నిర్మాణాలు శరవేగంగా ముందుకు సాగిపోతున్నాయి. నిర్మాణ అనుమతులు మంజూరులో వేలాది రూపాయలు చేతులు మారుతూ అనధికార నిర్మాణాలకు ఊతమిస్తున్నాయి. అపార్ట్మెంట్ల నుండి వాణిజ్యసముదాయాల వరకు ఈ జాడ్యం కొనసాగుతుంది. ఇల్లు నిర్మాణానికి గ్రామపంచాయతీ నుండి అనుమతి పొంది కమర్షియల్ వినియోగానికి నిర్మాణాలు చేసినా అడిగేవారు లేరు. ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు కొనసాగించినా అడ్డుకోవడంలో అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తుంది. గృహాలను వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తూ గ్రామపంచాయతీ ఆదాయాన్ని దోపిడీ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. అనధికార నిర్మాణాలలో అధికార రాజకీయపక్ష నేతల పేర్లు చెప్పి అందిన కాడకు దండుకునే పరిస్థితి పట్టణంలో పెరిగిందని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అక్రమ నిర్మాణాలు అడ్డుకోవడంలో గ్రామపంచాయతీ పూర్తిగా విఫలమైందని ప్రతిపక్ష పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. నరసన్నపేట పట్టణం వాణిజ్య కేంద్రంగా మారడంతో భూముల విలువలు విపరీతంగా పెరగడం. వాణిజ్య అవసరాలకు వినియోగించే నిర్మాణాలు జోరుగా జరగడం పెద్ద ఎత్తున కొనసాగుతుంది. దీనివల్ల గ్రామపంచాయతీ ఆదాయం పెరగాలి కానీ, అనధికార వసూళ్లతో ఆదాయం అనుకున్నంత పంచాయతీకి చేరడం లేదని మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## యోగాంధ్ర కరపత్రాలు అందజేత



**ఆరిలోవ, జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగ పై అవగాహన కల్పిస్తూ బుధవారం 9 వ వార్డు విశాలాక్షి నగర్, సంజీవ్ నగర్, ఎస్సీ, ఎస్టీ కాలనీ లో సచివాలయం సిబ్బంది, ఆర్.పి లతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి యోగాంధ్ర కరపత్రాలు పంచిపెట్టారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ పాల్గొని యోగేంధ్ర కరపత్రాలను అందజేసి యోగ చేయటం వలన ఉయోగాలను గూర్చి ప్రజలకు వివరించి వారికీ రిజిస్ట్రేషన్ చేశారు. శనివారం జరగబోయే యోగాంధ్ర కార్యక్రమం లో అందరు హాజరు కావాలని యోగ పై మరింత అవగాహనా పొందాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, ఆర్.పి వీరవేణి, సచివాలయం అడ్మిన్, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల ఈశ్వరరావు, నల్ల పెద్ద ఈగల కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నాన్ని చరిత్ర పుటల్లో నిలిపే విధంగా అందరూ కృషి చేయాలి

### ఎంపీ శ్రీభరత్



**గాజువాక, జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా గాజువాకలో గురువారం జరిగిన సమావేశంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. రానున్న 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, విశాఖపట్నాన్ని చరిత్ర పుటల్లో నిలిపే విధంగా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గాజువాకలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ



శ్రీభరత్ మాట్లాడుతూ, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు, సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు యోగాంధ్ర సదస్సు ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన కోరారు.యోగా దినోత్సవం నాడు విశాఖపట్నంలో జరిగే కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలని, ఈ లక్ష్య సాధనకు స్థానిక ప్రజలు, సంస్థలు, విద్యార్థులు, యోగా ఔత్సాహికులు అందరు కలిసి పనిచేయాలని శ్రీభరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం విశాఖపట్నంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం అందరు ముందుకు రావాలని ఎంపీ శ్రీభరత్ మరోసారి పిలుపునిచ్చారు.

## 21న యోగాను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



**ఆరిలోవ, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఈ నెల 21 ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా 13వ వార్డు అన్నా క్యాంటీన్ సమీపంలో వార్డు కార్యాలయం వద్ద వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది ఆర్పీలు, కూటమి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, కనిగిరి శాసనసభ్యులు యోగాంధ్ర నియోజకవర్గ ఇన్చార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ఆర్పీలు కూటమి నాయకులు అందరూ కలిసి ప్రజలందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనేలా చేయాలని కోరారు. 13వ వార్డుకు సంబంధించి A17,C37 కంపార్ట్మెంట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు10 వార్డు కార్పొరేటర్ మద్ది రామలక్ష్మి రాజశేఖర్, పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు, వార్డు కార్యదర్శి యల్లమల్లి సురేష్ 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజా రావు వార్డు క్లస్టర్ ఇంచార్జ్ బాలస్వామి మహిళా అధ్యక్షురాలు రమణి, తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

### - ప్రత్యేక పూజల్లో మాజీ మేయర్



**ఆరిలోవ, జూన్ 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు ఆరిలోవ టిఐసి పాయింట్ పరిధిలోగల శ్రీ వెంకటేశ్వర స్వామి 16 వ వార్షికోత్సవం సందర్బంగా విశాఖ మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ కి ఆలయ అర్చకులు స్వాగతం పలికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి జన్మదిన సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పార్టీ లీడర్లు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ ఈ ఆలయాన్ని దర్శించుకుంటే మేలు జరుగుతుందని కోరుకున్న కోరికలు నెరవేరుతాయి అని భక్తులకు విశేష నమ్మకం అందువల్ల ఆరిలోవలో ఉన్న ప్రజలందరూ శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే విశాఖ నగర ప్రజలకు అందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

## 38వ వార్డులో యోగాంధ్ర ర్యాలీ



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** విశాఖ సాగర్ తీరంలో శనివారం జరగనున్న జరగనున్న యోగాంధ్రను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సాధికారత బిసి తెలుగుదేశం పార్టీ కన్వీనర్, 38వ వార్డు టిడిపి అధ్యక్షులు గోడి నరసింహాచారి పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం వార్డులో నిర్వహించిన యోగాంధ్ర అవగాహన ర్యాలీ కి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 5 లక్షల మందితో గిన్నిస్ బుక్ ఆఫ్ ద రికార్డ్ లక్ష్యంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం లో 38వ వార్డు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు 17 దేశాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 38వ వార్డు తరఫున 14 బస్సుల్లో యోగా దే కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్నట్టు నరసింహ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి త్రినాధ రావు, పెద్దపూడి బ్రహ్మాజీ, తాళబత్తుల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ



**గాజువాక, జూన్ 19, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 66 వార్డులో ఇందిరా కాలనీ ప్రైమరీ స్కూల్లో కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. పిల్లల భవిష్యత్తు కోసం 67 లక్షల పైగా తల్లికి వందనం ఇవ్వటంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ప్రతి ఒక్కరికి నాణ్యత మైన స్కూల్ యూనిఫామ్, బెల్టు, షూస్, బుక్స్, అలాగే పిల్లలకి మధ్యాహ్నం భోజనం పథకంలో కూడా విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఉపాధ్యాయుల తో చర్చించారు వార్డు అధ్యక్షులు గోమాడ వాసు. పాఠశాలలో జరుగుతున్న విద్యా విధానాల కోసం మాట్లాడుతూ పిల్లలతో కొంత సమయం గడిపి ప్రతి ఒక్కరికి ఈ కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో విద్య, వైద్యం, అభివృద్ధి, విషయంలో వెనకాడే ప్రసక్తే లేదన్నారు.

## వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా మద్దాల అప్పారావు నియామకం



**గాజువాక, జూన్ 19, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం పరిధిలోని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీ 65వ వార్డ్ అధ్యక్షులుగా మద్దాల అప్పారావు నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. మద్దాల అప్పారావు మాట్లాడుతూ తనను 65వ అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు పదవి రావ డానికి ప్రోత్సహించిన గాజువాక మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి , విశాఖజిల్లా పార్టీ అధ్యక్షులు కే కే రాజు , శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ,ప్రాంతీయ సమన్వయకర్త కురశాల కన్నబాబు, మాజీ మంత్రి వర్యులు, అనకాపల్లి పార్టీ అధ్యక్షులు గుడివాడ అమరనాథ్, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి,చింతలపూడి వెంకటరామయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర మంత్రులతో యోగాలో పాల్గొన్న మేయర్ పీలా





**విశాఖపట్నం, జూన్ 19, మేజర్ న్యూస్:** విశాఖ వేదికగా జూన్ 21 న నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం విశాఖ ఆర్కే బీచ్ విశ్వ ప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ప్రధాన యోగ వేదిక వద్ద యోగా కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రులు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రహదారులు భవనాల శాఖమంత్రి బిసి జనార్దన్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి , ఆరోగ్యశాఖ స్పెషల్ సెక్రటరీ ఎం. తిరుమల కృష్ణ బాబు, ఎమ్. ఎ అండ్ యు డి ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ .సురేష్ కుమార్, ఆయుష్ సెక్రటరీ రాజేష్ కోటెచా, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరే%శీ%దిర ప్రసాద్ లతో కలిసి నగర మేయర్ పీలా శ్రీనివాసరావు యోగ క్రియలలో పాల్గొని అందరికీ స్ఫూర్తినిచ్చారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తో కలిసి యోగా కార్యక్రమాలకు సంబంధించి బీచ్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ ను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న విశాఖలో నిర్వహిస్తున్నందున ఈ యోగా దినోత్సవ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు కేంద్ర రాష్ట్ర మంత్రులు, అధికారులు తో పాటు దాదాపు 5 లక్షల మంది యోగ ఔత్సాహికులు, ప్రజలు పాల్గొంటున్నందున నగరంలో పారిశుధ్య నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలుగకుండా అవసరమగు మౌలిక సదుపాయాలు మీ కల్పిస్తూ ఎప్పటికప్పుడు వ్యర్ధాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, పబ్లిక్, మొబైల్ టాయిలెట్లు, రోడ్లు నిత్యం పరిశుభ్రంగా ఉంచేలా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను ఆదేశించారు. నగరంలో యోగా నిర్వహించే ప్రాంతాల్లో ప్రజలు సౌకర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## 28న 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4 జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్ మరియు మెయిన్ ఆఫీ కాంటీన్ నకు జూన్ 28వ తేది ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయము, కనకలదిబ్బ వాణిజ్య సముదాయము, రెల్లివీధి వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు మరియు జివిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ షిప్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 28-06-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో 4వ జోనల్ కార్యాలయం లోని పర్యవేక్షకును సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లా మృతి ఉత్తరాంధ్ర బీసీలకు తీరని లోటు

### ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :** ఉత్తరాంధ్ర జిల్లాల బీసీల నాయకుడు, కార్మికుల పక్షపాతి, మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం మృతి ఉత్తరాంధ్ర జిల్లాల బీసీలకు తీరని లోటని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వవస్థాపక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి పేర్కొన్నారు. స్వర్గీయ పల్లా సింహాచలం కుమారులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను డాక్టర్ సుంకరి రమణమూర్తి పరామర్శించారు. పల్లా సింహాచలం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుంకరి మాట్లాడుతూ విశాఖ జిల్లా కార్మిక లోకం ఒక గొప్ప కార్మిక నాయకున్ని కోల్పోయిందని పేర్కొంటూ, బీసీల ఐక్యతకు తన వంతు కృషి చేస్తూ, ఒకవైపు కార్మికులకు న్యాయం కోసం పోరాటాలు చేస్తూ, మరోవైపు శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన పల్లా సింహాచలం ప్రస్తుత తరానికి మార్గదర్శకులని కొనియాడారు. స్థానిక నాయకత్వం కోసం క్రియాశీలకంగా పోరాడిన పల్లా సింహచలంని ఉత్తరాంధ ప్రజలు మదిలో దాచుకుంటారని పేర్కొంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన, తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర కార్యకర్తల తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అఖిలభారత యాదవ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి దత్తి అజయ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర యాదవ కులానికి పెద్దదిక్కుగా ఉండే వారని ఆయన సేవలను కొనియాడారు.

## యోగాంధ్ర ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చూడండి

### రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :** విశాఖ వేదికగా యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా జూన్ 21న విశాఖ బీచ్ ప్రాంతాల్లో నిర్వహించనున్న 11 వ అంతర్జాతీయ దినోత్సవం కార్యక్రమం ఏర్పాట్లలో ప్రజలకు, యోగా ఔత్సాహికులకు వసతులు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ .సురేష్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. సంపత్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర జీవీఎంసీ అధికారులతో కలిసి ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద యోగా ప్రధాన వేదిక, పార్కు హొటల్, తేనేటి పార్కు, సీతకొండ, ఏ వన్ గ్రాండ్, తిమ్మాపురం తదితర పరిసర ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాటులను, త్రాగునీరు, పబ్లిక్ టాయిలెట్లు,పారిశుధ్య పనులు, లైటింగ్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ నగరంలో నిర్వహించే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగా కార్యక్రమానికి లక్షలాదిమంది ప్రజలు వస్తున్నందున నగరంలో పలుచోట్ల తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి పనులు ఎంతవరకు పూర్తయ్యాయో అని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. యోగ కంపార్ట్మెంట్లల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వాటిలో నిరంతరం నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలందరూ ఆయా పాయింట్లకు వద్దకు రాత్రి వస్తున్నందున లైటింగ్, మరుగుదొడ్లు, తాగునీరు పారిశుధ్యంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ప్రతి ప్రాంతంలో అధిక సంఖ్యలో పారిశుధ్య కార్మికులను, అధికంగా అవసరమాకు మరుగుదొడ్లను ఏర్పాటు చేసి నిత్యం పారిశుధ్యం పై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వ్యర్ధాల లేకుండా రోడ్లను, పరిసరాలను పరిశుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరులు కృష్ణారావు, కె.వి.ఎన్. రవి తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో కృషి చేద్దాం..

# గిన్నిస్ రికార్డును సాధిద్దాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్ న్యూస్:** ప్రతీఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కోరారు. సమన్వంతో పనిచేయడం ద్వారా గిన్నిస్ రికార్డును సాధిద్దామని పిలుపునిచ్చారు. ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ విధులను నిర్వర్తించాలని కోరారు. యోగాంధ్ర కార్యక్రమంలో కంపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జిలు, తాహసీల్దార్లు, డిప్యుటీ కలెక్టర్లు, ఐఏఎస్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్లో గురువారం సాయంత్రం అవగాహనా సదస్సును నిర్వహించారు. యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణ బాబు మాట్లాడుతూ, వివిధ స్థాయి అధికారులు, వేదికల ఇన్‌ఛార్జిలు చేయాల్సిన విధులను, ఏర్పాట్లను వివరించారు. ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణను ఎంతో ప్రతిష్టగా తీసుకుందని, హాజరయ్యే ఏ ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది రాకుండా ఏర్పాట్లను చేయడం జరిగిందని చెప్పారు. గిన్నిస్‌బుక్ రికార్డును తప్పనిసరిగా సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ కంపార్ట్‌మెంట్‌కు ఒక ఇన్‌ఛార్జిను నియమించామని, కంపార్ట్‌మెంట్‌లో సుమారు 600 నుంచి 1300 మంది వరకు ఉంటారని తెలిపారు. యోగా ప్రక్రియను పర్యవేక్షించేందుకు 2,600 సిసి కెమేరాలను ఏర్పాటు చేశామన్నారు. వంద మందికి ఒక మరుగుదొడ్డిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పారిశుధ్య సిబ్బందిని వినియోగించి మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కంపార్టెంట్‌మెంట్‌కు ఒక ఏఎన్‌ఎం, ఇద్దరు ఆశా వర్కర్లను నియమించామని, 104 వాహనాలను, మందులను సిద్దంగా ఉంచుతామని తెలిపారు. అలాగే ప్రతీ 5 కిలోమీటర్లకు ఒక ఐదు పడకల ఆసుపత్రిని కూడా సిద్దం చేస్తున్నామని చెప్పారు. నిర్మానుష్య ప్రాంతాల్లో పాములు, ఇతర విష క్రిములు రాకుండా అటవీ శాఖ చేత మందులను మూడుసార్లు పిచికారీ చేయిస్తున్నామని, అలాగే 35 మంది పాములు పట్టేవారిని సైతం సిద్దం చేశామని తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా సముద్రంలో గత ఈతగాళ్లు కూడా సిద్ధంగా ఉంటారని సంసిద్దతను తెలియజేశారు. కార్యక్రమానికి హాజరయ్యేవారిని దింపిన కంపార్ట్‌మెంట్ దగ్గరకే వారిని తీసుకువెళ్లేందుకు బస్సులు వస్తాయని, వారు అక్కడే వేచి ఉండాలని సూచించారు.జిసిసి ఎండి కల్పన, ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ మాట్లాడుతూ, యోగా కార్యక్రమానికి హాజరయ్యే ప్రతీఒక్కరూ తమ హాజరు శాతాన్ని నమోదు చేసే విధానం, స్కానింగ్ పద్దతులను వివరించారు. గిన్నిస్‌బుక్ రికార్డులో నమోదు కావడానికి అర్హతలు, నమోదుచేసే విధానాన్ని, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ముఖ్యంగా వలంటీర్లపై ఎంతో కీలక బాధ్యత ఉందని, వచ్చినవారందరిచేతా స్కానింగ్ చేయించాలని కంపార్టెమెంట్ ఇన్‌ఛార్జిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి. నారాయణ, గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, కందుల దుర్గేశ్, కొలుసు పార్థసారధి, సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మూడు జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐఎస్ఎస్‌లో సాంకేతిక సమస్యలు

### ప్రముఖ జ్యోతిష్య పండితులు లక్కోజు శివరామ



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్ :** ఐఎస్ఎస్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రముఖ జ్యోతిష్య పండితులు, బ్రహ్మశ్రీ విశ్వకర్మ లక్కోజు శివరామ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అమెరికా అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన యాక్సియం మిషన్ 4 రోదశీ యాత్ర ఈ నెల 22న ముహూర్తం ఫిక్స్ చేసినా ఆ రోజు కూడా సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. భారత వ్యోమగామి శుభాంషు శుక్లా రోదశీ యాత్ర ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిందని వీరి యాత్ర భవిష్యత్తులో కూడా వాయిదాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒక వేళ వెళ్లినా తిరుగు ప్రయాణంలో అయినా సాంకేతిక సమస్యలు రావొచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గతంలో తాను చెప్పినట్టుగానే సమస్యలు తలెత్తినట్టు తద్వారా రోదశీ యాత్రలు వాయిదా పడ్డట్టు వివరించారు. అక్టోబర్‌లోపు నవ గ్రహాల సంచారం కొంత అనుకూలంగా లేకపోయినా రోదశీ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని అభిలషించారు.

## గుంప సోమేశ్వర ఆలయానికి నిధులు కేటాయించాలి

### దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికి జనసేన నాయకుల వినతి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 19 (మేజర్ న్యూస్):** కొమరాడ మండలంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ గుంప సోమేశ్వర ఆలయానికి నిధులు మంజూరు చేయాలని కురుపాం జనసేన నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామ్ నారాయణ రెడ్డిని కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. కురుపాం నియోజకవర్గంలో గల కొమరాడ మండలం శ్రీ గుంప సోమేశ్వర దేవాలయం అభివృద్ధికి మరియు కేశఖండ, పిండ ప్రధాన ఘాట్లు అదేవిధంగా స్నానాలు చేశాక వస్త్రాలు మార్చుకోవడానికి డ్రెస్ చేంజింగ్ రూమ్స్ మరియు కురుపాం నియోజకవర్గంలో గుమ్మలక్ష్మీపురంలో మరియు కొమరాడలో తిరుమల తిరుపతి కలియుగ దైవం శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాలను నూతనంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం జనసేన, కురుపాం మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు తెంటు శ్రీకర్ ఉన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: గంటా



**పాలకొండ, జూన్ 19, మేజర్ న్యూస్:** పట్టణంలో జరిగే జగన్నాథస్వామి రథయాత్రలో భక్తులకు ఎటువంటి ఇబ్బందు లేకుండా చూడాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్‌కుమార్ అధికారులకు సూచించారు. యాత్ర ఏర్పాట్లుపై గురువారం పలు శాఖల సిబ్బందితో జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో సమీక్షించారు. యాత్ర ప్రారంభానికి వారం రోజులు ముందుగానే బుట్టిమటం పరిసరాల్లోని పిచ్చిమొక్కలను తొలగించాలని, ఏ రోజు చెత్త ఆరోజే తరలించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ హేమంత్‌ను ఆదేశించారు. రోడ్లపై ఉన్న గుంటలను పూడ్చివేయాలని, అవసరమైన చోట తాగునీటి ఏర్పాట్లు చేయాలని ఏఈ దేవిప్రసాద్‌కు తెలిపారు. యాత్ర ఏర్పాట్లకు ఇప్పటికే కొంత నిధులు కోసం కౌన్సిల్‌లో ప్రతిపాదించామని, ఆ నిధులతో లైట్లు, తదితర వాటిని ఏర్పాటు చేస్తామని సంతోష్‌కుమార్ తెలిపారు. ఆరేళ్ల క్రితం ప్రారంభించిన రథం రక్షణ లేకపోవడంపై గంటా సంతోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఆలయ కార్యనిర్వహణాధికారి సర్వేశ్వరరావు చర్చించారు. ఎంతో చరిత్ర కలిగిన రథం 2018 లో పూర్తిగా శిథిలావ్థకు చేరుకుందని, ఆ సమయంలో పల్లా కొండబాబు సంకల్పంతో బొడ్డు రాంబాబు, దూబ వెంకటరమణ, బల్ల వెంకట్రావు, లోడగల దుర్గారావు, కొంత మంది సహకారం తో స్థానిక యువత పాలు పంచుకొని పర్లాకిమిడి కి చెందిన శిల్పుల తో, 20 లక్షల వ్యయం తో, 900 అడుగుల కలప తెప్పించి రథం నిర్మాణం చేపట్టామని తెలిపారు. 2019 కి నంది ఘోష రథం పూర్తి చేశామన్నారు. తదుపరి ప్రతి సంవత్సరం యాత్ర ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. ఈ సంవత్సరం రథానికి మరల పూర్తిగా రంగులు వేంచి స్థానిక శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, పల్లా కొండబాబు, పుర పెద్దలు, అధికారులు, అర్చకుల సహకారంతో లైటింగ్, మందుగుండ, రథం నడిచే మార్గాన్ని శుభ్రం చేంచి జగన్నాథ స్వామి రథ యాత్రను గణంగా నిర్వహిస్తామని గంటా సంతోష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఒక వార్డు కౌన్సిల్ ప్రతినిధి పడాల రాంబాబు, టీడీపీ నాయకులు జవరాజు, ఆలయ అర్చకులు, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## యోగాంధ్ర రాష్ట్రస్థాయి విజేతలను అభినందించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్







**పార్వతీపురం, జూన్ 19, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీల్లో విజేతలుగా నిలిచిన 10 మంది జిల్లా వాసులను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభినందించారు. ఈ మేరకు గురువారం ఆయన ఛాంబరులో కలిసిన విజేతలను కలెక్టర్ ప్రశంసిస్తూ, జిల్లాకు మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. రాష్ట స్థాయిలో జిల్లాకు ద్వితీయ స్థానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 16,17వ తేదీల్లో 13 విభాగాల్లో రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలు విజయవాడలో జరిగిన సంగతి విదితమే. అందులో మూడు ప్రథమ స్థానాలు, రెండు ద్వితీయ స్థానాలు, ఐదు తృతీయ స్థానాలను సాధించడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు జిల్లా నుంచి ప్రత్యేక బస్సులో విజయవాడకు తీసుకువెళ్లి వచ్చిన నోడల్ అధికారి గిరిజన సంక్షేమ శాఖాధికారి ఆర్.కృష్ణ వేణి, సమన్వయ అధికారి, జిల్లా పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ డా.రఘు (రమణ కుమార్) జిల్లా ఆయుష్ శాఖ కన్వీనర్ డా. కె.కె.వర్మ, యోగా గురు మోహన్ గంట యత్ తదితరులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు, ఇతర అధికారులు, విజేతలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పని గంటల భారాన్ని తగ్గించాలి

### ఏపీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్




**పార్వతీపురం, జూన్ 19, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన పని గంటల భారాని తగ్గించాలని ఎస్.డబ్లు.ఎఫ్ పార్వతీపురం డిపో కార్యదర్శి ఏ.ఎస్.తాతబాబు అన్నారు. ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం పార్వతీపురం స్థానిక ఆర్టీసీ డిపో గేటు బయట నిరసన తెలిపారు. సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, జిల్లా కోశాధికారి గొర్లి.వెంకటరమణ కార్యక్రమానికి సంపూర్ణ మత తెలిపారు. ఈ సందర్భంగా ఎ.ఎస్.తాతబాబు మాట్లాడుతూ కార్మికుల పని దినాలను ఎనిమిది నుండి పది గంటలకు పెంచడానికి ఎస్.డబ్ల్యూ.ఎఫ్ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, డ్రైవర్ కండక్టర్ పోస్టులను రిక్రూట్ చేయాలని, మహిళలకు నైట్ షిఫ్ట్ డ్యూటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి వై.మన్మధరావు మాట్లాడుతూ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. దీనివలన కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని శ్రమను అధికంగా దోచుకొని, తక్కువ వేతనం అందించే ప్రయత్నం నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతుందని దీనిని సిఐటియు వ్యతిరేకిస్తూ జులై 9న దేశవ్యాప్త జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ అధ్యక్షులు ఎస్.ఎస్.రావు, కోశాధికారి వెంకట్ పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో సికిల్ సెల్ ఎనిమియాపై అవగాహన




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 19:(మేజర్ న్యూస్):** గిరిజన గ్రామాల్లో ప్రజలకు సికిల్ సెల్ ఎనిమియా, నాణ్యమైన వస్తువుల వాడకంపై అవగాహన ఉండాలని తాడికొండ పీహెచ్సీ వైద్యులు బుద్దేశ్వర రావు అన్నారు. గురువారం తాడికొండ గ్రామంలో సికిల్ సెల్ ఎనీమియా అవగాహన ర్యాలీని నిర్వహించి మాట్లాడారు.గిరిజన ప్రజల ఆరోగ్యం కొరకు ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం సికిల్ సెల్ ఎనిమియా లేదని, దానిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహనా కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. గిరిజనులకు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. సికిల్ సెల్ ఎనిమియా ఒక వారసత్వ వ్యాధనీ,ఇది తల్లిదండ్రుల నుండి పిల్లలకు సంక్రమిస్తుందని, పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. సికిల్ సెల్ ఎనిమియా సోకిన బాధితులకు ప్రభుత్వం తరపున రూ: 10 వేలు ఎలా పొందాల్లో తమ సిబ్బంది తెలియజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి.రాధాకృష్ణ, ఎస్ వి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్స్ కోసం దరఖాస్తులకు ఆహ్వానం



**సీతానగరం జూన్ 19 మేజర్ న్యూస్:** మండలంలోని జోగంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు 2025-2026 సంవత్సరమునకు మిగలిన సీట్లు కోరకు 6,7,8 మరియు 9 వ తరగతి వరకు దరఖాస్తులు 23 వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు స్వీకరించబడును ప్రిన్సిపల్ కె ఈశ్వరరావు అన్నారు. అలాగే బాలురకు సంబంధించి ఎవరైనా 2025 26 సంవత్సరంకు సంబంధించి 6 7 8 9 తరగతులకు ప్రవేశాల నిమిత్తం దరఖాస్తులు తమ కార్యాలయానికి అందజేయాలని అన్నారు. దరఖాస్తు చేసుకునటువంటి విద్యార్థులు తమ యొక్క ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్ తప్పనిసరిగా అప్లికేషన్ కు జత చేయాలని సూచించారు. అప్లికేషన్ చేసుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 25వ తారీఖున బాలికలకు నెల్లిమర్ల నెల్లిమర్ల గురుకుల పాఠశాల నందు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అలాగే బాలురకు సంబంధించి 25వ తారీఖున కొప్పెర్ల నందు సొసైటీ నిర్వహిస్తుందని అన్నారు. ఈనెల 27న ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆన్లైన్లో పరీక్ష పరీక్ష రాసిన విద్యార్థులు కాలేజీకి వచ్చి సంప్రదించాలన్నారు




## పూర్ణపాడు- లాబెసు వంతెన నిర్మాణానికి నిధుల పట్ల హర్షం: లోవరాజు



గుమ్మలక్ష్మీపురం, జూన్ 19 (మేజర్ న్యూస్): కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండలంలో ఉన్న నాగావళి నది మీద పూర్ణపాడు లాబిసు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బ లోవరాజు తెలిపారు. నాగావలి నదికి ఒకవైపు ఉన్న సుమారు 11 గ్రామపంచాయతీలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే కురుపం పార్వతిపురం మీదగా 80 కిలోమీటర్ల ప్రయాణం చేయవలసి ఉంటుంది. అనేక సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో నది మీద ప్రయాణం చేసి అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. దశాబ్దాలు లాంటి ప్రజల కల ఎన్నికల సమయంలో వంతెన పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు,పవన కళ్యాణ్ హామీ ఇవ్వడం జరిగింది.కురుపాం శాసన సభ్యులు, ప్రభుత్వం విప్ తోయిక జగదీశ్వరి కృషి ఫలితంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం చాలా ఆనందకరమైన విషయమన్నాడు. వెంటనే పనులు మొదలుపెట్టి ఈ ప్రాంత ప్రజలు కల నెరవేరుస్తారని కోరుచున్నామన్నారు.

## తురకనాయుడువలసలో రచ్చబండ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి





గుమ్మలక్ష్మీపురం, జూన్ 19 (మేజర్ న్యూస్): జియ్యమ్మవలస మండలం, తురకనాయుడువలస గ్రామపంచాయతీ ఎస్సీ వీధిలో గురువారం యూత్ కమిటీ యువత శ్రమదానంతో నిర్మించిన రచ్చబండ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరై ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు గ్రామ పంచాయితీ ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసి, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పథకం వర్తింపజేసిన సందర్భంగా పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చిత్రపటాలకు ఎమ్మెల్యే పాలభిషేకం చేశారు. అలాగే కుదమ పంచాయతీలో, తురకనాయుడువలస పంచాయతీలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, ఎంపీపీ బొంగు సురేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైసర్ కమిటీ మెంబర్ నందివాడ కృష్ణబాబు, వొట్టిగెడ్డ ప్రాజెక్టు ఛైర్మన్ యం. సత్యం నాయుడు, వైస్ ఛైర్మన్ ముంజేటి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి జోగి భుజంగరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కర్రి రాజేంద్ర, టీడీపి సీనియర్ నాయకులు పూడి సీతారాం, దాసరి రామరావు మరియు తురకనాయుడు వలస గ్రామ మాజీ సర్పంచ్ మరడ శ్రీనివాసరావు, సర్పంచ్ పోతల నాగమణి, మరియు గ్రామ పంచాయతీ పెద్దలు, మహిళలు, కమిటీ కుర్రాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమంలు



గరుగుబిల్లి, జూన్ 19, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీశిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమంలు, తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితరపూజ కార్యక్ర మాలు జరిగాయి. అదేవిధంగా శ్రీశిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్ఠాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హోమంలు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. అదే విధంగా ఈహోమములు చేయించు కోవడంవల్ల ఈతి బాధలు తొల గడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈహోమంలు కార్య క్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్షవస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. పూజా కార్యక్రమాల్లో పారాది, పాలకొండ, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేయడం జరిగిందన్నారు.

## డ్రగ్స్‌తో యువత జీవితం నాశనం చేసుకోవద్దు: కృష్ణమోహన్



మక్కువ, జూన్ 19, మేజర్ న్యూస్: విద్యార్థులు గంజాయి , డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని , యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా ఈగల్ బృందం నార్కోటిక్స్ జిల్లా ఇంచార్జ్ పి కృష్ణమోహన్ తెలిపారు. గురువారం నాడు మక్కువ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ చాలా కీలకమైందని , ఈ దశలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలు వాడకం వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని , గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని విద్యార్థులు వాటి నియంత్రణకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు ఆ మత్తులో ఏం చేస్తున్నారో తెలియని విధంగా నేరాలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన సామాజిక , మానసిక , శరీరక అనారోగ్యాలు తలెత్తుతాయని సూచించారు. దేశ భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతీ పౌరుడు బాధ్యతగా తీసుకొని ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సమాజాన్ని పట్టిపీడించే మత్తు పదార్థాల నియంత్రణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, ఇందుకు ప్రజలు పోలీస్ సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉన్న , అమ్మ కాలు చేసిన , రవాణా చేసిన చట్టపరంగా శిక్షకు అర్హులవుతారని ఆయన హెచ్చరించారు. మాదక ద్రవ్యాల రవాణా , అమ్మకాలపై 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు , లేదా సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని , సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా ఈగల్ బృందం నార్కోటిక్స్ జిల్లా ఇంచార్జ్ పి కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కువ ఎస్ఐ, ఎం వెంకటరమణ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు యధావిధిగా విద్యుత్ సరఫరా



గరుగుబిల్లి, జూన్ 19, మేజర్ న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు శుక్రవారం విద్యుత్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు నిలుపుదల చేసిన నేపథ్యం లో యధావిధిగా విద్యుత్ సరఫరా ఉంటుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు. ఈనెల 21న విశాఖపట్నంలో జరగనున్న యోగాం ధ్ర కార్యక్రమంకు విద్యుత్ శాఖకు సంబంధించిన పలువురు సిబ్బంది ప్రత్యేక విధులకు హాజరవుతున్న నేపథ్యంలో శుక్రవారం నిర్వహించ నున్న అభివృద్ధి పనులను నిలుపు దల చేయడం జరిగిందని పేర్కొన్నా రు. ఆయా గ్రామాల పరిధిలోని విద్యుత్ శాఖకు సంబంధించిన నిర్వహణ పనులు నిలుపుదల చేసిన కారణంగా గరుగుబిల్లి, నాగూరు, సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయడం జరగదని ఈమేరకు వినియోగ దారులు ఈవిషయాన్ని గమనించాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు.

## గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకే డిఏ జుగా గ్రామసభలు

### ఎంపీడీవో త్రివిక్రమరావు



గుమ్మలక్ష్మీపురం, జూన్ 19 (మేజర్ న్యూస్): గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారం కోసమే డి ఏ జుగా (దర్తీ అభా జన్ జాతీయ (గ్రామ ఉత్కర్ష్ అభియాన్) గ్రామ సభలనునిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో త్రివిక్రమ్ రావు అన్నారు.గురువారం ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం, చింతలపాడు, లక్కగూడలో ఏఓ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డి ఏ జుగా గ్రామ సభలో పాల్గొనీ మాట్లాడారు. గ్రామాల్లో అవసర మైన మౌలిక సదుపాయాలు నిమిత్తం సూక్ష్మ ప్రణాళికలు తయారు చేసేందుకు మండల స్థాయి అధికారులతో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సభలను నిర్వహించిన సమయంలో గిరిజనులకు సంబంధించిన సమస్యలను గుర్తించిన అనంతరం పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.గిరిజన గ్రామాల లో మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా డిఏ జుగా గ్రామ సభలను నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈగ్రామ సభలకు మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని తెలిపారు. ఈ మేరకు గిరిజన ప్రజలు తమ సమస్యలను అందజేస్తే పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మక నీలావతి, బిజెపి నాయకులు నిమ్మక సింహాచలం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే కార్యక్రమం



గరుగుబిల్లి, జూన్ 19, మేజర్ న్యూస్: మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల ఉప తహసిల్దార్ మర్రాపు రాజేంద్ర వెల్లడించారు.మండల తహ సీల్దార్ కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో నిర్వహించనున్న రెవిన్యూ డే సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.రెవిన్యూ డే వేడుకల్లో భాగముగా ఉద్యోగుల బాధ్యతలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈమేరకు రెవెన్యూ డే కార్యక్రమానికి గ్రామ రెవెన్యూ అధికారులు, తదితర సిబ్బంది విధిగా హాజరు కావాలని ఉప తహసిల్దార్ రాజేంద్ర తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి



**గరుగుబిల్లి, జూన్ 19, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనువాస రావు అన్నారు.వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అనే కార్యక్రమంపై గురువారం మండ ల కేంద్రంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనువాసరావు మాట్లాడారు.భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారం చేపట్టి 11 సంవ త్సరాలు పూర్తి కావడం జరిగిందన్నా రు. ఈ11 సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడీకి దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా మహిళా మోర్చా నాయకురాలు చంద్రమ్మ, వీరఘట్టం మండలం బిజెపి అధ్యక్షురాలు మహాలక్ష్మి, బిజెపి నాయకులు తుమ్మగుంట రాము,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సిరమ్మ జన్మదిన వేడుకలు



**విజయనగరం టౌన్, జూన్ 19, మేజర్ న్యూస్:** సిరి సహస్ర (సిరమ్మ) జన్మదినం సందర్భంగా నేడు విజయనగరం లో ఉదయం గం 8.00 లకు ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర మరియు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తో కలిసి విజయనగరం లోని కొత్త పేట లో ఉన్న శ్రీ సంపత్ వినాయకుని ఆలయం ను దర్శించి, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి,పండితుల ఆశీర్వచనం పొందారు. తదనంతరం ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించి, పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేసి, వేద పండితుల ఆశీర్వాదం పొందారు. అనంతరం సిరి సహస్ర రైసింగ్ పేలస్, ధర్మపురి ఇంటి వద్ద ఎన్.వి. ఎన్.బ్లడ్ బ్యాంకు వారిచే రక్త ధాన శిభిరం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, మరియు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న బ్లడ్ క్యాంపు లో పాల్గొన్నారు. అనంతరం విజయనగరంలోని డెఫ్ అండ్ డం స్కూల్ లో కేక్ కటింగ్ పిల్లలకు చాక్లెట్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు. తదనంతరం ఉదయం 11:30 గంటలకు హిజ్రాస్ కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన చీరలు పంపిణీ, వికలాంగులకు వీలు చైర్స్ పంపిణీ, అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం గం 12.30 లకు పద్మనాభం పార్టీ ఆఫీసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో కేక్ కటింగ్ చేశారు. మధ్యాహ్నం గం 01.00 నిమిషాలకు ఆనందపురం శుభంశ్రీ ఫంక్షన్ హాల్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమిలి నియోజకవర్గం లోని పద్మనాభం, ఆనందపురం, భీమిలి, మధుర వాడ, ఎండా డ, తగరపువలస, కార్యకర్తలు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తో కేక్ కటింగ్ చేసి, వచ్చిన వారికి విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు మరియు విజయనగరం జిల్లా చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**పాలకొండ, జూన్ 19, మేజర్ న్యూస్:** కార్మికులకు నష్టం చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు అయ్యేంత వరకు ఐక్యంగా పోరాడదామని ,సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు పిలుపునిచ్చారు. గురువారం సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు బి. అమర వేణి అధ్యక్షతన జరిగిన పాలకొండ మండల సిఐటియు విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు,హక్కులను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం వారిచ్చే కమీషన్ లకు కక్కుర్తి పడి కార్మిక చట్టాలు,హక్కులు రద్దు చేసి వారిని కట్టు బానిసలుగా మార్చడం కోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడాన్ని ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నామన్నారు.ఒక వైపు కార్పొరేట్లకు రుణాలు మాఫీ చేస్తూ,కొత్తరుణాలు ఇస్తూనే మరోవైపు పేద ప్రజలపై చిన్న, మధ్య తరహా పరిశ్రమల యాజమాన్యాలపై విద్యుత్ యూజర్ చార్జెస్,జి యస్ టీ,పన్నులు వేయడంతో వేల సంఖ్యలో పరిశ్రమలు మూత పడ్డాయని,ఫలితంగా కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం మానుకోవాలన్నారు. కార్మికుల సమస్యల పైన విశాఖపట్నంలో జరగబోయే ఆల్ ఇండియా మహాసభలు కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం లిఅంగన్వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఎన్ .హిమప్రభ, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె .గౌరీశ్వరి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి అర్తమూడి లక్ష్మణరావు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎడ్ల శ్రీనివాసరావు, శ్రీ కోట దుర్గ మార్కెట్ కళాసి యూనియన్ జై గోవిందరావు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ పాలకొండ కార్యదర్శి సిహెచ్ సంజీవి, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు మండల కార్యదర్శి కాదా రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో శాసన సభ్యుల వేతనాలు మాత్రమే పెంచుకుని,కార్మికుల జీతం పెంచకుండా పనిగంటలు పెంచి,ఉద్యమాల వైపు రానీయకుండా,సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.కార్మిక హక్కుల కోసం జులై 9 న జరిగే సమ్మెను పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో జయప్రదం కొరకు జూన్ 25వ తేదీ బుధవారం పాలకొండలో పాత బస్టాండ్ వద్దజీపు యాత్ర ప్రారంభమవుతుంది. కావున ఉదయం 10 గంటలకు అందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , జి .జెస్సి బాయ్, కె. శారద ,ఎం. శ్రీదేవి, ఎస్. చిట్టమ్మ ,బి. కమల, బి .బుజ్జి ,పి. లలిత ,ఎం. వీరం నాయుడు ,బి. శివ ,ఎం రమేష్,ఎర్నేన సింహాచలం,వి.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం రాయితీపై గిరిజన రైతులకు చిరుధాన్యాలు విత్తనాలు



**పాచిపెంట, జూన్ 19, మేజర్ న్యూస్:** ప్రభుత్వం గిరిజన రైతు లకు 90 శాతం రాయి తీపై చిరుధాన్యాల విత్త నాలను అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధి కారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో గురువారం మిలియా కంచూరు గిరిజన గ్రామంలో పొలం పిలుస్తుంది అను కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో చిరుధాన్యాల సాగును పెంపుదల చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖలో ప్రభుత్వ అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే గిరిజన రైతులు పోడు మొక్కజొన్న సాగులో మొక్కజొన్న సాగును చేపట్టవద్దని, ఎకరానికి కనీసం 5000 ఆదాయం కూడా రావట్లేదని గిరిజన రైతులే తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం చోడి పంట కు కేజీ 49 రూపాయల వరకు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఎలాంటి సాగు ఖర్చులు లేని చిరుధాన్యాల ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. చిరుధాన్యాలను జీవామృతాలను ఉపయోగించి సాగు చేసినట్లయితే దిగుబడులు మరింతగా పెరుగుతాయని, మొక్కజొన్న సాగు ద్వారా రసాయన ఎరువులను పోడు భూమిలో వేయడం వలన పోడు వ్యవసాయం తొందరగా నిస్సారం అవుతుందని కాబట్టి గిరిజన సాంప్రదాయ పంటల ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## గొట్టివలసలో ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, జూన్ 19, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారు లకు కనీస వేతనం అందాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధి లోని గొట్టివలస గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడు తున్న చెరువు అభివృద్ధి పనులను గురువారం పనులను ఎంపీడీవో పైడితల్లి పరిశీలించారు.ఈసందర్భం గా పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు సంబంధించిన మస్తర్లను ఎంపీడీవో పైడితల్లి పరిశీలించిన అనంతరం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణకు తగు సూచ నలు సలహాలు అందజేశారు.అనం తరం ఎంపీ డీవో పైడితల్లి మాట్లా డుతూ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ముందుగా సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులు కొలతలు ఇవ్వాలని పేర్కొన్నారు. కనీస వేతనం ప్రతి ఒక్కరికి అందా లని,ఈమేరకు ఉపాధి హామీ పథకం సిబ్బంది వేతనదారులకు అవగా హన కల్పించాలని ఆదేశించారు. ఈపరిశీలనలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణ తదితరులు వున్నారు.

## వెలుగులో జరుగుతున్న అవినీతిపై పూ్త సమాచారం అందించాలి



**రామభద్రపురం, జూన్ 19 . మేజర్ న్యూస్ :** మండలంలోని వెలుగు కార్యాలయంలో వివిధ పథకాలు అమలులో జరు గుతున్న అవినీతి, అక్ర మాలపై పూర్తిస్థాయిలో సమాచారం అందించాలని తెలుగుదేశం పార్టీ నాయ కులు మామిడివలస, రొంపల్లి ఎంపిటీసీలు మడక తిరుపతినాయుడు, భవిరెడ్డి శంకరరావులు సూచించారు. బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో జరిగిన రసాభాస నేపథ్యంలో మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం వెలుగు సీసీలతో సమావేశమయ్యారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు ఇస్తున్న స్త్రీనిధి ఎన్ని వాం యిదాలు కట్టాలి అనే దానిపై పూర్తి సమాచారం అందించాలని కోరారు. కొన్ని గ్రామాల్లో వివోఏలు 23 వాయిదాలకంటే అదనంగా 3 నుంచి 5 వాయిదాలు లబ్దిదారుల నుంచి అక్రమంగా వసూళు చేస్తున్నారని, అలాగే స్త్రీనిధి కట్టినప్పుడు రశీదులు కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వెలుగు ద్వారా అందుతున్న వివిధ పథకాల్లో సర్పంచ్లు, ఎంపిటీసీలకు ఎందుకు సమాచారం ఇవ్వడంలేదని, గ్రామాల్లో ఉన్న వివోఏలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇంత వరకు మండలంలో స్త్రీనిధి రుణాలు ఎంతమేరకు ఇచ్చారు, ఎంతమేరకు రికవరీ జరిగిందన్న విషయాలు అందించాలన్నారు. అలాగే డ్వాక్రా మహిళల నుంచి గతంలో రూ.310లు బిగ్ ఇంపెక్ట్ ద్వారా వసూళు చేశారని, ఎంతమేరకు మండల సమాఖ్య అకౌంట్లో ఈ నిధులు జమయ్యాయన్న విషయాలు కూడా ఆరా తీశారు. అదే విధంగా ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు సున్నా వడ్డీ రుణాలు ఏయే గ్రామాల్లో ఎంత మందికి అందించారు. ఇందులో కూడా అర్హులకు కాకుండా బినామీలకే కట్టబెట్టారన్న ఆరోపణలు ఉన్నాయని, దీనిపై కూడా పక్కా సమాచారం అందివ్వాలని సూచించారు. అలాగే మండలంలోని 4 గ్రామాలను పేదరిక గ్రామాలుగా గుర్తించారని, ఈ గ్రామాలకు ఇంతవరకు ఎంత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందో తెలియజేయాలని అన్నారు. అలాగే ప్రతి నెలా వివోఏలు జీతం కోసం చేసే తీర్మాణాల జెరాక్స్ కాపీలు అందివ్వాలని అన్నారు. బూసాయవలస వివోఏ ఆరు నెలల నుంచి విధుల్లో లేకపోయినా ఆమెకు ప్రతీ నెలా జీతం ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. మహిళలను అగ్రగామిగా చేయాలన్న ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో పథకాలు రూపొందిస్తుందని, వెలుగు కార్యాలయం ద్వారా లక్ష్యాలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నప్పటికీ కింది స్థాయిలో ఉన్న వివోఏలు ప్రభుత్వ ఆశయాలను నీరుగార్చడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలు తీసుకుంటున్న రుణాలు సక్రమంగా వినియోగిస్తున్నారా, ఎంతమంది మహిళలు ఈ ర ణాల ద్వారా అభివృద్ధి సాధించారు అనే దానిపై వెలుగు సిబ్బంది దృష్టిసారించకుండా కాసుల వేటలో పడి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోకుండా చేయడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. అయితే తాము లేవనెత్తిన ఈ ప్రశ్నలకు ఎన్ని రోజుల్లో సమాధానం ఇస్తారని సీసీలను అడిగారు. డీఆర్డీఏ ఏపీడీతో మాట్లాడి ఈ వివరాలు అందిస్తామని వెలుగు సీసీ సింగరాజు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం యువ నాయకుడు గంటసాయికుమార్, మరికొంతమంది వెలుగు సీసీలు పాల్గొన్నారు.

## ఇది వర్షపు నీరు అనుకుంటే పొరపాటే

### ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి భవనం నుంచి నిర్లక్ష్యంగా పారుతున్న మోటారు నీరు



**పూసపాటిరేగ, జూన్ 19, మేజర్ న్యూస్:** ప్రతి నీటి బొట్టును ఒడిసిపెట్టి పొదుపు చేస్తే భవిష్యత్ తరాలకు తాగునీటి సమస్య ఉండదని చెప్పడానికి ఆచరణ యోగ్యంగా ఉంటుంది. కానీ తాగునీటి పొదుపును ఎంతమంది పాటిస్తున్నారన్నదే వేధిస్తున్న చిక్కు ప్రశ్నగా మారింది. ఇందుకు నిదర్శనమే మండల కేంద్రమైన పూసపాటి రేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల తాగునీటి వృధా చేస్తూ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తున్నారు. పూసపాటిరేగ ప్రధాన రహదారి మార్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉండగా ఆ భగవంతులపై సింటెక్స్ ట్యాంకులను నిర్మించి పైపులైన్ల ద్వారా మోటారు సహాయంతో నీరెక్కిస్తారు. నీటి సమస్య ఉన్నప్పుడు మోటారు ఆన్ చేసి సింటెక్స్ ట్యాంక్ ద్వారా నీరు నింపుతారు. తర్వాత మాత్రం సింటెక్స్ ట్యాంకు మీరు నిండిన వెనక భాగంలో ఉన్న ఆర్ఎంపి రహదారువైపు పొంగిపొర్లుతున్నప్పటికీ కళాశాల సిబ్బంది పట్టించుకోరు. ఈ ట్యాంక్ నీరు ప్రతిరోజు ఇదే పరిస్థితి ఉండడంతో రహదారులు వృధా నీరుకు సాగునీరుల పొంగిపొర్లు పోతుంది. ఫలితంగా రహదారి కూడా గుంతలుగా మారి దెబ్బ తినడంతో పాడైన రహదారిని ఇటీవల కొన్ని నెలల కిందట రహదారితో మరమ్మత్తులను నిర్వహించారు. తాజాగా కళాశాలకు చెందిన మోటారు నీరు ప్రతిరోజు ఇదే నిర్లక్ష్యంతో పొంగిపొర్లు పోతుండడంతో మరల రహదారి సమస్య వస్తుందేమోనని వాహనదారులకు చర్చనీయంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడి నీటి వృధాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఆర్‌సిహెచ్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన అడిషనల్ డైరెక్టర్



**పార్వతీపురం, జూన్ 19, మేజర్ న్యూస్:** ఆర్‌సిహెచ్ 2.0 కార్యక్రమాన్ని స్థానిక ఎన్.జి.ఓ హోమ్ లో వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు డా. అనిల్‌కుమార్ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్స్ బృందంతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. సీతానగరం మండలం పెడంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య ఆరోగ్య సిబ్బందికి ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. దీని ద్వారా గర్భిణిలు, పిల్లల ఆరోగ్యం మెరుగుదల, మాతా శిశు మరణాలు తగ్గుదల ఉంటాయని అన్నారు. కావున దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.పద్మావతి, డా.నారాయణ, డా.ఎం. వినోద్ కుమార్, డా. టి.జగన్మోహనరావు, డా.రఘు, డెమో సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పరిశీలన



**చీపురుపల్లి జూన్ 19 మేజర్ న్యూస్:** స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్ల నిర్వహణను మండల ప్రత్యేక అధికారి, డి ఎల్ డి ఓ హేమసుందర్రావు గురువారం పరిశీలించారు. ఈనెల 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడి విశాఖపట్నంకి రాబోతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగ దినోత్సవంలో మండలానికి చెందిన అన్ని గ్రామ సచివాలయాల నుంచి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. అందులో భాగంగా పాఠశాలలో పరిసరాలను పరిశీలించి సిబ్బందికి ఏర్పాట్లు పై సూచనలను చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో గురువారం మెనూ ను పరిశీలించి విద్యార్థులకు వడ్డించి రుచి చూశారు. అధికారులకు పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యను ప్రధానోపాధ్యాయురాలు డి.ఉమామహేశ్వరి తెలిపారు. మరుగుదొడ్ల మరమ్మత్తుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని డి ఎల్ డి ఓ హేమ సుందరరావు చెప్పారు. మరుగుదొడ్ల మరమ్మతులు నిమిత్తం ఎంపీడీవో నిధుల నుంచి మంజూరు కు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్.డి, ఇన్చార్జ్ ఎంపీడీవో ఐ.సురేష్, మండల విద్యాశాఖాధికారి ఎమ్.బూసి నాయుడు, ఏ.ఓ ప్రవీణ్, పాఠశాల సిబ్బంది, పీఈటీ లు పి.స్వరూప్, కె.మురళీధర రావు పాల్గొన్నారు.

## నేడు తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే కార్యక్రమం



**సీతానగరం, జూన్ 19, మేజర్ న్యూస్:** మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల ఉప తహసిల్దార్ ఏ ఉమామహేశ్వర రావు వెల్లడించారు.మండల తహ సీల్దార్ కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో నిర్వహించనున్న రెవిన్యూ డే సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని .రెవిన్యూ డే వేడుకల్లో భాగముగా ఉద్యోగుల బాధ్యతల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డే కార్యక్రమానికి గ్రామ రెవెన్యూ అధికారులు, తదితర సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## కొట్యాడ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ ఉపాధ్యాయుల ఆర్థిక సాయం



**లక్కవరపుకోట, జూన్ 19, మేజర్ న్యూస్:** మండలంలోని పొట్టిగా ఉన్నత పాఠశాలలో పనిచేసే బదిలీపై వెళ్లిన పోరు ఉపా ధ్యాయులు మొత్తంగా 12 మంది పాఠశాల అభివృద్ధికి విని యోగించమని 16,000 నగదును ప్రస్తుతం ఎచ్ ఎం జామి అప్పలనా యుడు కు అందజేశారు ఇంటికాడ పాఠశాలకు ప్రత్యేకత ఉందని పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొంటూ తమకు తోచిన సహాయం అందిస్తున్నారని ఇది చెప్పుకోదగ్గగొప్ప విషయమని హెచ్ఎం అప్పలనాయుడు అన్నారు చక్కటి వాతావరణం కలిగిన పాఠశాలను దీపం మొదటిసారి చూడమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎ పిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్ముడు శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుమార్తె చదువు నిమిత్తం ఎమ్మెల్యే కోళ్ల ఆర్థిక సాయం



**లక్కవరపుకోట, జూన్ 19, మేజర్ న్యూస్:** టిడిపి పార్టీలో ఎన్నో ఏళుగా కార్యకర్తగా నాయకుడిగా పనిచేసి సర్పంచ్ గా ఎన్నికై రంగాపురం గ్రామానికి సేవలు అందించి అనారోగ్యంతో అకాల మరణం పొందిన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన సందర్భంలో 3 ఏళ్ల క్రితం మృతుని కుమార్తెక చదువు పూర్తయ్యే వరకు తాము అండగా ఉంటామని ఇచ్చిన మాటను ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు నిలబెట్టుకుంటూ వస్తున్నారు సర్పంచ్ కుమార్తె గ్రీష్మ ఇంజనీరింగ్ చదువుకు మూడు సంవత్సరాలుగా ప్రతి ఏడాది 50,000 చొప్పున అందజేస్తూ ఇప్పటికి 150000 సహాయాన్ని అందించారు మూడో సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న గ్రీష్మకు గురువారం రంగాపురం గ్రామంలో 50000 నగదును ఈ ఏడాది చదువు నిమిత్తం కుటుంబ సభ్యులు గ్రామస్తులు సమక్షంలో ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు తమ ఊరి అమ్మాయి చదువు నిమిత్తం సహకరిస్తున్న ఎమ్మెల్యే దంపతులకు మేము ఎప్పుడు అండగా ఉంటామని తమ అభిమానం తెలిపారు ఈ సందర్భంగా లలిత్ కుమార్ మాట్లాడుతూ టిడిపి పార్టీలో ఉన్న కార్యకర్తలు నాయకులు కోళ్ల కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని నమ్మిన వారిని నట్టేట ముంచే రకం కాదని అందరం కలిసికట్టుగా అన్నదమ్ములు వలె పార్టీ కోసం పార్టీ మనుగడ కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు టీడీపీ పార్టీ మండల కార్యదర్శి కొట్యాడ ఈశ్వర రావు రంగాపురం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## ఇంటర్నేషనల్ యోగా డే ట్రయల్ రన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల





**లక్కవరపుకోట, జూన్ 19, మేజర్ న్యూస్:** ఈ నెల 21న విశాఖపట్నంలో జరిగే ఇంటర్నేషనల్ యోగ డే ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సందర్భంగా విజయనగరం జిల్లాలో ఉన్న ఉన్నతాధికారులతో కలిసి గురువారం ఉదయం ప్రత్యేక బస్సులలో ఎల్.కోట నుండి కొత్తవలస మీదుగా విశాఖకు ట్రైల్ రన్ నిర్వహించడం జరిగింది. ఈ ట్రైలర్ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఇతర జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు ప్రధానమంత్రి మోడీ సీఎం చంద్రబాబు పాల్గొనే ఈ యోగా కార్యక్రమానికి వచ్చే వారు నీర్ణిత సమయానికి చేరుకొని కార్యక్రమం విజయవంతం అయ్యో లా అధికారులకు ఏర్పాట్లు చేయాలనీ సూచించారు ఉదయం 7 గంటలకు కి మొదలయి 9 గంటలకు ముగిసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఇంటర్నేషనల్ యోగ డే విశాఖపట్నంలోనిర్వహించడం ద్వారా భారతదేశం అలాగే ప్రపంచ దేశాలన్నీ ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని కనుక అందరూ నిబద్ధత వ్యవహరించి యోగాడే ని విజయవంతం చేసి గిన్నిస్ రికార్డులకు ఎక్కేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి జూన్ 19: మేజర్ న్యూస్:** బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. బొబ్బిలి పట్టణం, రామభద్రపురం, బాడంగి, తెర్లాం, బొబ్బిలి మండలాలు నుంచి వచ్చిన నాయకులు మరోయు పౌరులు తమ సమస్యలను ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే, బొబ్బిలి పట్టణం టీడీపీ అబ్జర్వర్ ఉరిటి సురేంద్ర గ ఎమ్మెల్యే ని కలిసి పార్టీ సంబంధిత విషయాలపై పట్టణ చైర్మన్, పార్టీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులతో కలిసి చర్చించారు.. తెర్లాం, బాడంగి మండలాలకు నూతన పిఓ లుగా భాధ్యతలు తీసుకున్న అధికారులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం, యోగాంధ్ర-2025 సందర్భంగా చిత్రలేఖనం పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించిన శ్రీ సనపతి కృష్ణను (బొబ్బిలి తారకరామ కాలనీ వాసి)ని అభినందించి సత్కరించారు.

## 600 మండలాల్లో రెండు కోట్లమందితో

# యోగాంధ్ర : ఎమ్మెల్యే కళా



**చీపురుపల్లి జూన్ 19 మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో 21 న నిర్వహించనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆరువందల మండలాలతో రెండు కోట్ల మంది భాగస్వామ్యంతో నిర్వహించే కార్యక్రమం ప్రపంచ రికార్డు నమోదు కానుందని స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో కోటి మందితో నిర్వహించిన యోగా కార్యక్రమానికి దీటుగా ప్రస్తుతం యోగాంధ్రా కార్యక్రమం రెండు కోట్ల జనాభాతో విశాఖపట్నం నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రపంచస్థాయిలో చరిత్ర సృష్టించనున్నదని కళా వెంకట రావు వివరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూటమి పాలకుల నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా కార్యక్రమం దిగ్విజయం అయ్యేలా తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు అందరూ కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. భారతదేశంలో పుట్టిన యోగ ప్రపంచ వ్యాప్తంగా ఆవిష్కరించుబడుతుందని, ఇది భారతదేశ ఘనత అని ఆయన కొనియాడారు. యోగాలో ప్రాణ శక్తి ఉందని ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి రోగాలను దూరం చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో సూరత్ లో కోటి మందితో యోగ కార్యక్రమం చేశారని ఇప్పుడు రెండు కోట్లకు పైచిలుకు జనాభా ఆంధ్రాలో నమోదు అయ్యాయని ఇది ఒక ప్రపంచ రికార్డు గా పరిగణిస్తున్నామన్నారు. ఈ ఘనత కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే కళా వెంకట్రావు అన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులకు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, వి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## 27న పాడేరు

# ఐటిడిఏ ఎదుట ధర్నా



**అరకులోయ,జూన్19,మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి జన్మన్ పథకం ఇళ్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పాడేరు ఐటీడీఏ ఎదుట ఈ నెల 27వ తేదీ శుక్రవారం ధర్నా చేస్తున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ తెలిపారు. మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన గొందివలస ఆదిమ జాతి గిరిజన గ్రామంలో ధర్నాకు సంబంధించి ముద్రించిన కరపత్రాలను ఆయన గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులకు చెల్లించాల్సిన 21 కోట్ల 54 లక్షల రూపాయలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు.బిల్లులు మంజూరు కాక ఇళ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆయన చెప్పారు. పీఎం జన్మన్ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులు గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగులకు చేతులు తడిపితే గాని బిల్లులు మంజూరు చేయడం లేదని ఆయన ఆరోపించారు. పేదలైన లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేసి బస చేయాలనే భావంతో ముడుపులు చెల్లించక తప్పడం లేదని ఆయన పేర్కొన్నారు.ఈ మేరకు గృహ నిర్మాణ సంస్థలో ముడుపుల బాధను తొలగించి బకాయి బిల్లులను విడుదల చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ముసిరి మల్లన్న, ప్రకాష్ రావు,సాంబమూర్తి, నగేష్,రామారావు,కృప తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో

# యోగాంధ్రపై ర్యాలీ




**అరకులోయ,జూన్19, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు,జాతీయ సేవా పథకం వాలంటీర్లు అరకు లోయలో యోగాంధ్ర పై గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు.స్థానిక డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది.ర్యాలీలో యోగాసనాల విశిష్టతపై నినాదాలు చేశారు. అంతకుముందు యోగా శిక్షకురాలు వై.విజయలక్ష్మి నేతృత్వంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలు రకాల యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్,వైస్ ప్రిన్సిపాల్ పి. కొండబాబు, ఎన్ఎస్ఎస్ పిఓలు వై.విజయలక్ష్మి,పి. నాగబాబు,మొష్య.అనిత కుమారి,అధ్యాపకులు ఎస్. అప్పారావు,గణేష్, కామేశ్వరరావు,లచ్చన్న, రాజు,సోంబాబు,సునీల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ఎనీమియా వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ






**డుంబ్రిగుడ, జూన్ 19, మేజర్ న్యూస్:** సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధి నిర్మూలనపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రాకుండా ఉండేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మొదలైన ర్యాలీ మూడు రోడ్ల జంక్షన్ మీదుగా డుంబ్రిగుడ పురవీధుల గుండ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని అంబిక రమణి, శౌరి, పి హెచ్ ఎన్, రత్నం హెల్త్ అసిస్టెంట్లు లవ రాజ్, రవీంద్ర, స్వామి, హరికృష్ణ, సంజీవ్ కుమార్, ప్రభాకర్, దామోదర్, ఎం ఎల్ హెచ్ పి లు, శిరీష, భాగ్య, లావణ్య, ఏఎన్ఎం లు ప్రసన్న, లక్ష్మి, కాంత, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం విద్యార్థులకు వరం

### తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ ఈశ్వరి, జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్



**చింతపల్లి జూన్ 19 మేజర్ న్యూస్:-** తల్లికి వందనం విద్యార్థులకు వరమని తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ లు అన్నారు. గురువారం చింతపల్లిలో సుడిగాలి పర్యటన చేసిన వారు స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం లో తల్లికి వందనం పథకం విద్యార్థులకు వరంగా మారిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉన్న ఒక్కరికి మాత్రమే అమ్మ ఒడి పేరిట నగదు జమ చేసే వారిని ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరిట ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమంది కి తల్లికి వందనం పేరిట నగదు జమ చేయడంతో విద్యార్థులు ఉన్న ప్రతి ఇంట పండగ వాతావరణం నెలకొంది అన్నారు. పిల్లలను చదివించు కునేందుకు తల్లిదండ్రులు పడే ఆర్థిక భారాన్ని కూటమి ప్రభు త్వం చాలావరకు తీర్చేందుకు ఈ పథకం ఉపయోగపడు తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే క్రమంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న సన్న బియ్యంతో ఆహారం అందించడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా ఆ వసతి గృహ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి ఎస్ ఎన్ రాజు, వసతి గృహ అధికారిణి నూక రత్నం, ఉపాధ్యాయునిలు గిడ్డి ఈశ్వరి, శ్రావణ్ కుమార్ లను దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలు అందిపుచ్చుకునేలా విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్**





**చింతపల్లి జూన్ 19 మేజర్ న్యూస్ :** ఉన్నత లక్ష్యాలు చేరు కోవాలంటే విద్యార్థి దశ నుంచే ఇష్టపడి చదవాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను అందిపుచ్చు కోవచ్చునని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ విజయ రాణి లతో కలిసి గురువారం చింతపల్లి ఏజెన్సీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భం గా చింతపల్లి గిరిజన సంక్షేమ బాలిక ల ఆశ్రమ పాఠశాలలో పాఠశాల ప్రధానో పాధ్యాయు డు సత్యనారా యణ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. అనం తరం విద్యార్థు లను ద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థు లు ఉన్నత స్థాయికి ఎదగా లంటే ప్రణాళిక బద్ధంగా కృషి చేయాల్సి ఉందని, అప్పుడే ఉన్నత స్థాయికి చేరు కోవచ్చు నన్నారు. అదే విధంగా యోగ కార్యక్రమం ఈవెంట్ గా కాకుం డా దినచర్యలో భాగం చేసు కోవాలని సూచించారు. మన్య ప్రాంతం నుంచి విశాఖపట్నం లో జరిగే ప్రపంచ యోగా డే కార్య క్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అవకాశం ను గిరిజన విద్యార్థులు అదృష్టంగా భావిం చాలన్నారు. విశాఖలో జరిగే యోగా డే కార్య క్రమం గిన్నిస్ బుక్ లో రికార్డు గా నమోదు కానున్న దన్నారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి మాట్లాడు తూ విద్యార్థు లు చదువు పట్ల ఆసక్తి పెంచుకొని, చదువు కున్న పాఠశాలకు,తల్లిదండ్రు లతో పాటు ఏజెన్సీ ప్రాంతా నికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురా వాలన్నారు. ఇందు లో భాగంగానే పదో తరగ తి, ఇంటర్ లో అత్యధిక మార్కు లు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింద న్నారు. ఇందులో భాగంగా ఇటీవల షైనింగ్ స్టార్స్ అవా ర్డ్స్ లకు ఎంపిక చేసి విద్యార్థు లకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తిం పు నిచ్చింద న్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక మండల అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి, సర్పంచ్ దురియ పుష్ప లత, తెదేపా నాయకులు పాండు రంగ స్వామి చింత పల్లి జి సి సి డి.ఎం. బి. వెంకటే ష్.మేనేజర్ సుగునాదం తెదే పా సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు, తెదేపా పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణ చంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్, శెట్టి నాగేశ్వర రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద రావు, గోసరెడ్డి సోమేశ్వర రావు సతీష్, జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, ఉపా ధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి, వీరేంద్ర కుమార్,లోతుగెడ్డ సర్పంచ్ చింతర్ల సునీల్, మాజీ ఎంపీటీసీ లు సొలబం కంఠం నాయుడు, అరడా వీరబాబు, ఆశ్రమ బాలికల పాఠశాల వార్డెన్ నూక రత్నం తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమం లో జి సి సి చైర్మన్ శ్రావణ్ కుమార్, తెదేపా నియో జవర్గ ఇన్చార్జ్ ఈశ్వరి లు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

**తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంఛార్జ్ ఈశ్వరి**



**చింతపల్లి జూన్ 19 మేజర్ న్యూస్:-** మన్య ప్రాంతంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టపరిచేందుకు, పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్ చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో కలిసి కూటమి పార్టీలకు చెందిన నాయకులతో సమావేశమైన ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ,మన్య ప్రాంతంలో కూటమి ప్రభుత్వ లక్ష్యాలను, అదే క్రమంలో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. గతంలో వైకాపా ప్రభుత్వం చేసిన పొరపాట్ల వలన రాష్ట్రం అధోగతి పాలైందన్నారు.దాన్ని సరి చేసేందుకు కూటమి పార్టీలు శతవిధాల ప్రయ త్నాలు చేస్తున్నాయన్నారు. ఒకవైపు ఆ ప్రభుత్వంలో జరిగిన నష్టాలను పూడ్చు కుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు రేయింబవళ్లు శ్రమిస్తున్నారన్నారు. అటు వంటి వారి నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం సుభిక్షం గా ఉండాలంటే కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సైనికుల్ల పని చేయవలసిన అవసరం ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో తెదేపా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కిల్లో పూర్ణచంద్రరావు, వంతల బుజ్జిబాబు సహా ఆ పార్టీలకు చెందిన నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాంధ్రను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి జూన్ 19: మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర-2025 ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పిలుపునిచ్చారు. ఈ మేరకు బేబీనాయన మాట్లాడుతూ ఈ నెల 21న శనివారం విశాఖపట్నంలో ఎంతో ఘనంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు హాజరుకావాలని కోరారు.

## హెచ్‌టీ ఎలక్ట్రికల్ ఫోల్‌ను ఢీకొట్టిన ఆటో.. తప్పిన పెను ప్రమాదం



**లక్కవరపుకోట, జూన్ 19, మేజర్ న్యూస్:** మండలంలోని విశాఖ అరకు ప్రధాన రహదారిపై రోడ్డు పక్కన గల హెచ్ టి ఎలక్ట్రికల్ ఫోల్ ని ఆటో ఢీకొన్న సంఘటనలో ఆటో ముందుభాగం నుదురుదుగా ఎలక్ట్రికల్ పోల్ మధ్యకు విరిగి ఆటోపై పడింది ఆ సమయంలో విద్యుత్తు ఆగి ఆగిపోయింది లేనట్లయితే పెను ప్రమాదం జరిగి ఆటో లో ప్రయాణిస్తున్న డ్రైవర్ కు వాహనదారులకు విద్యుత్ షాక్ తగిలి ప్రాణనష్టం సంభవించి ఉండేది ఆటోలో ఎద్దును తరలిస్తున్న సమయంలో మూడు చక్రాలు ఆటో కావడంతో ఎద్దు ఆటోను కుదుపులకు గురి చేయడంతో హ్యాండిల్ కాన్సోలేక అదుపు తప్పి ప్రమాదవశత్తు పోల్లి ని గుద్దినట్టు ఆటో డ్రైవర్ తెలిపాడు ల11 కె.వి విద్యుత్తు స్తంభాన్ని గుద్దడం తో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది వెంటనే స్పందించిన విద్యుత్ ఎ ఈ సూరిబాబు జే ఈ వెంకట సత్యం లు సిబ్బంది తో వెళ్లి సప్లై పునరుద్దరణ కి కృషి చేసారు విరిగిన స్తంభం మార్చి కొత్త స్తంభం ఏర్పాటు చేసారు పేరు ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి

**జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్**



**చింతపల్లి జూన్ 19 మేజర్ న్యూస్:-** కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సిబ్బంది కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. తెదేపా పాడేరు నియోజక వర్గం ఇన్ ఛార్జ్ గిడ్డి ఈశ్వరి, పాడేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బొర్రా విజయ రాణిలతో కలిసి గురువారం ఆయన చింతపల్లి లో పర్యటించారు... ఈ సందర్భంగా చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో జి సి సి డివిజనల్ మేనేజర్ బుక్క వెంకటేష్ ఆధ్వర్యంలో చింతపల్లి, గూడెం కొత్త వీధి మండలాలకు చెందిన జి సి సి ఉద్యోగులు, సిబ్బందితో నిర్వహించిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ ద్వారా ప్రజలకు అందుతున్న నిత్యావసర సరుకులు పంపిణీ లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. సమయ వేళలు పాటిస్తూ, ప్రజలనుంచి మన్ననలు పొందేలా విది నిర్వహణ ఉండాలన్నారు. ప్రజల నుంచి పిర్యాదులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. 60 ఏళ్ల వయసు కలిగిన వృద్ధులకు, వికలాంగులకు నిత్యవసర సరుకులను ఇళ్ల వద్దకు తీసుకొని వెళ్లి పంపిణీ చేయాలని సూచించారు. ఈ విధానంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ లో ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కార దిశగా ఆలోచన చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో కాఫీ సాగు చేస్తున్నప్పటికీ మన్య ప్రాంతంలో గిరిజన రైతులు సాగు చేస్తున్న కాఫీ పంటకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని, దీనికి కారణం ఈ ప్రాంతంలో కాఫీ ని సాంప్రదాయ పద్ధతులలో, సేంద్రీయ విధానం ద్వారా సాగు చేయడమే అందుకు కారణం అన్నారు. అదేవిధంగా మన్య ప్రాంతంలో విరివిగా సాగయ్యే మిరియాలు,పసుపు వంటి వాణిజ్య పంటలకు కూడా మంచి గుర్తింపు ఉందన్నారు. వీటిని జి సి సి ద్వారా గిట్టుబాటు ధర చెల్లించి, కొనుగోలు చేసే యోచనలో జి సి సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, గిడ్డి ఈశ్వరి, తెదేపా అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, చల్లంగి జ్ఞానేశ్వరి, పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, పెదిరెడ్ల బేతాళుడు, చింతపల్లి జి సి సి మేనేజర్ సుగునాదం, చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల చెందిన జి సి సి ఉద్యోగులు,సిబ్బంది, కూటమి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు..

## పంట మార్పిడితోనే అధిక దిగుబడులు



**మెంటాడ, జూన్ 19, మేజర్ న్యూస్:-** వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి పంట మార్పిడితోనే సాధ్యవడుతుందని ఏరువాక కేంద్రం ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త లక్ష్మణ్ అన్నారు. ఏరువాక కేంద్రం విజయనగరం మరియు రిలయన్స్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నాడు మెంటాడ మండలం పెదచామాలాపల్లి గ్రామంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్యంగా రైతు పండించే పంటల్లో సరైన మార్పులు తీసుకు వచ్చినట్లయితే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని డాక్టర్ లక్ష్మణ్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మన పెద చామలాపల్లి పరిసర ప్రాంతాల్లో ఎక్కువమంది రైతులు సరైన సమయంలో నాట్లు వేయకపోవడం వలన దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. అందుకొరకు రైతులు పంటలు ఎద జల్లే పద్ధతులను వేసుకోవడం వలన ఖర్చు తగ్గించి అధిక దిగుబడి సాధించవచ్చునని అన్నారు. అంతేకాకుండా ఎద జల్లిన మూడు రోజులు లోపల రైతులు పిటాక్లోర్ అనే మందును ఎకరాకు 60 మిల్లీగ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకున్నట్లయితే మొదటి దశలో వచ్చు కలుపు నివారించుకోవచ్చు అని తెలియజేశారు. మీరు మరింత వ్యవసాయ సమాచార కొరకు రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800 సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, సురేష్ పాల్గొన్నారు.

## అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై కఠిన చర్యలు




**కశింకోట, జూన్ 19, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారిపై అధిక లోడుతో ప్రయాణించే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. గురువారం అధిక లోడుతో లారీలు ప్రయాణించడంతో తనిఖీలలో భాగంగా లారీని పట్టుకున్నామని స్వామినాయుడు తెలిపారు. ప్రమాదకరంగా అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలపై నియంత్రణ విధించేందుకు కశింకోట పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. అధిక బరువుతో వెళుతున్న లారీలు తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని చెప్పారు. రహదారి భద్రత, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బయ్యవరం జంక్షన్ లో వాహనాలను తనిఖీ చేస్తుండగా అధిక లోడుతో వెళ్తున్న లారీని గుర్తించి అనకాపల్లి డి టి ఓ కి అప్పగించామని చెప్పారు. జిల్లా రవాణా శాఖ అధికారి అధిక లోడుతో వెళు తున్న లారీకి 80 వేల రూపాయలు జరిమానా విధించినట్లు చెప్పారు. ప్రతిరోజూ వాహనాలు తనిఖీలు జరుపుతామని ఈ సందర్భంగా సిఐ స్వామి నాయుడు తెలిపారు.

## పూడిమడక ఉప్పు టేరు కాలుష్యం



**అచ్యుతాపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** పూడిమడక ఉప్పు టేరులో పెరుగుతున్న జల కాలుష్యంపై ఆగ్రహించిన మత్స్యకారులు, ఉప్పు కార్మికులు అచ్యుతాపురంలోని రాష్ట్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ (ఏపీఐఐసీ) జోన్ కార్యాలయంలో ఫైనాన్స్ మేనేజర్ కృష్ణవేణి గారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఆర్థిక మండలంలో ఉన్న కొన్ని ఫార్మా సంస్థలు రసాయన వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండానే రాత్రి వేళల్లో ఏపీఐఐసీ కాల్వల ద్వారా పూడిమడక ఉప్పు టేరులోకి విడుదల చేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఇలాంటి నిర్లక్ష్యంతో ఉప్పు టేరు జలాలు తీవ్రంగా కలుషితమై, చేపలు పెద్ద ఎత్తున చనిపోతుండటంతో పూడిమడక గ్రామానికి చెందిన వందలాది మత్స్యకారులు, ఉప్పు తయారీ కార్మికులు తమ ఉపాధిని కోల్పోతున్నారు. ఉప్పు నీటిపై ఆధారపడే ఈ వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. పైగా, దుర్వాసనతో పరిసర ప్రాంతాల్లో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. ఇప్పటికే అనేక మార్లు ప్రజా ప్రతినిధులతో పాటు, కలెక్టర్, రెవెన్యూ అధికారి, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఫిర్యాదులు చేసినా ఎటువంటి స్పందన లేదని మండిపడ్డారు. పూడిమడక నుండి సముద్రంలోకి కలుషిత నీరు చేరడం వల్ల సముద్ర తీర ప్రాంతాలు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు. దీన్ని తక్షణమే పరిగణలోకి తీసుకుని, కాలుష్యానికి కారణమైన సంస్థలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, ఉప్పు కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. లేకపోతే ప్రజా ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చోడిపల్లి అప్పారావు (మాజీ ఉప సర్పంచ్, జిల్లా మత్స్యకార నాయకులు), వాసుపల్లి పద్మ శ్రీనివాస్ రావు (వైస్ ఎంపీపీ), రెవిడి ఆనందరావు (ఉప్పు రైతు), మేరుగు అప్పలరాజు, ఎరిపిల్లి చిట్టిబాబు, కోవిరి బందయ్య, చోడిపల్లి అమ్మోరియ్య, వాసుపల్లి ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంగవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల సమావేశం



**పాయకరావుపేట, జూన్ 19 మేజర్‌న్యూస్:** మండలంలోని మంగవరం గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా ఇంఛార్జి పోచపల్లి వెంకట్రావు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 న మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో ఎబిసి వర్గీకరణ సాధించుకున్నామని చెప్పారు. జూలై 7 న మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ప్రతీ గ్రామంలోనూ ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట మండల నూతన అధ్యక్షుడిగా ఆరుగుల రమేష్ ,పాయకరావుపేట టౌన్ అధ్యక్షుడుగా ఆరుగుల కొండబాబులను జిల్లా నాయకులు నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు యలక మల్లిబాబు, ఎంఎస్పీ అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధి కొల్లి చిన్న అప్పారావు, ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు, ఎలమంచిలి నియోజకవర్గం ఇంఛార్జి కుందూరు ప్రవీణ్ కుమార్, ఆరుగుల రమేష్ ,బొడ్డపాటి సతీష్ , ఆరుగుల మోషే , బొడ్డపాటి రాజుబాబు, దూలపల్లి నానాజీ,అధిక సంఖ్యలో మహిళలు, మాదిగ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## శనివారం నుంచి కొత్త మార్కెట్ యార్డ్ లోనే వారపు సంత



**రావికమతం, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట లో శనివారం నిర్వహించనున్న వారపు సంత ఇకపై కొత్త మార్కెట్ యార్డ్ లోనే కొనసాగుతుందని సర్పంచ్ కోన లోవరాజు తెలిపారు. మెయిన్ రోడ్ లో వారపు సంత నిర్వహించడం వలన ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని పోలీస్ శాఖ పలుమార్లు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చిందన్నారు. దీనివలన దుకాణదారులు కొనుగోలుదారులు, నర్సీపట్నం - వడ్డాది రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమకు ఫిర్యాదులు అందయని సర్పంచ్ వివరించారు. ఈ ఇబ్బందుల నుంచి బయటపడేందుకు పంచాయతీ స్థలంలో కొత్తగా మార్కెట్ యార్డు నిర్మించమన్నారు. వర్షం కురిసినా బురద మయం కాకుండా క్వారీ బుగ్గితో మార్కెట్ ఆవరణ అంతా చదును చేయించామని తెలిపారు ఇకనుంచి కొత్త మార్కెట్ యార్డ్ లోనే వారపు సంత కొనసాగించాలని నిర్ణయించామని సర్పంచ్ కోన లోవరాజు చెప్పారు.

## సికెల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



**దేవరాపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** ప్రపంచ సికెల్ సెల్ ఎనీమియా డే సందర్భంగా దేవరాపల్లి పి హెచ్ సి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైవాడ పంచాయతీ శివారు బేతపూడి కేజీబీవీలో విద్యార్థునులకు వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో దేవరాపల్లి ప్రభుత్వ వైద్య అధికారిణి ఈ పూజ్యా మేఘన, సి హెచ్ ఒ ఎం. ఆనంద్, ఎం పి ఎల్ ఎం ఏ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని కాపలా కాసే జవాన్ ఇంట్లో చోరీ




**కొయ్యూరు, జూన్ 19, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామంలో దేశ రక్షణకై కాపు కాసే జవాన్ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే దేశ సరిహద్దుల్లో కాపు కాసే జవాన్ కె నాగమోద మహేష్ బుధవారం ఇంట్లో లేని సమయంలో దొంగలు తలుపులు బద్దలు కొట్టి ఇంట్లో చొరబడి సామాన్లు చిందరవందరగా చేసి బీరువా తాళాలు వేసి ఉండడంతో చోరీకి విఫలయత్నం చెందారు. సదరు మహేష్ బుధవారం రాత్రి ఊరు నుంచి వచ్చిన వెంటనే తలుపులు బద్దలు కొట్టి ఉండటం చూసి స్థానిక సర్పంచ్ సింహాద్రి కి తెలియజేశారు. అనంతరం గురువారం ఉదయం పోలీస్ కంప్లైంట్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## యోగ దినోత్సవంలో పాల్గొనే వారికి శిక్షణ



**రావికమతం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి మండలం నుంచి తరలి వెళ్లే వారికీ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వెళ్లేందుకు మండలంలో గ్రామానికి ఆరుగురు చొప్పున ఎంపిక చేశారు వీరందరికీ యోగ పై అవగాహన ఉన్న శేఖర్ నాని లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు, రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోదీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన సోదరులను పరామర్శించిన ఎమ్మెల్యేలు 'బగ్గు', 'గౌతు'



**కోటబొమ్మాళి, జూన్ 19, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కోమటి సంఘం అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్‌ల మాతృమూర్తి పరమపదించడం పట్ల , వారి కుటుంబాన్ని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ లు పరామర్శించారు. గురువారం కోటబొమ్మాళి లో బోయిన గోవిందరాజులు నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష ఇటీవల దివంగతులైన ప్రేమకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాలో బోయిన కుటుంబానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. దశాబ్దాలుగా ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ స్థానిక ప్రజలతో బోయిన కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ప్రేమకుమారి సంపన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఆధ్యాత్మిక రంగంతోపాటు అనేక దానధర్మాలు చేస్తూ సాధారణ గృహిణిగా ఉంటూ.. ఆమె సంతానం కలిగిన కుమారులను సమాజంలో ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో తల్లిగా ఆమె పాత్ర ప్రశంసనీయమన్నారు. ప్రేమ కుమారి మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటుని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బోయిన గోవిందరాజులుతోపాటు ఆయన కుటుంబ సభ్యుల వద్ద విచారం వ్యక్తం చేస్తూ.. వారిని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పలాస ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, పలాస టిడిపి నేత శాసనపురి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి రైతు భరోసా కేంద్రంలో గురువారం ఉదయం రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు రాయితీపై విత్తనాలు పంపిణీ చేశారు. ఏ. కొత్తపల్లి రైతు భరోసా కేంద్రంలో 201 బస్తాలు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో వరి సాగు చేసే రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. వరి సాగులో రైతులకు సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ పెంటారావు, కంచిపాటి రాజునాయుడు, పండూరి నాగేశ్వరరావు, పెద్దాడ చిన ఎరుకునాయుడు, కోట్యాడ ఈశ్వరరావు,కొప్పాక నూకరాజు,పెద్దాడ దేముడు నాయుడు,కన్నంరెడ్డి త్రిమూర్తులు,అగ్రికల్చర్ అసిస్టెంట్ దివ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనీమియాపై విద్యార్థులకు అవగాహన



**కోటబొమ్మాళి, జూన్ 19, మేజర్‌న్యూస్:** సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మద్ది నితీష్ కుమార్ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించారు. గురువారం సికిల్ సెల్ ఎనీమియా దినం పురస్కరించుకుని రక్తహీనత, తదితర లక్షణాలు ఉన్న విద్యార్థులను అవగాహన కల్పించారు. అనుమానస్పద వ్యక్తులకు రక్తపరీక్షలు నిర్వహించే సౌకర్యం ఉందని అన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా ఎర్రరక్తకణములకు సంబంధించిన వ్యాధని, ఇది జన్యుపరంగా తల్లితండ్రుల నుండి సంక్రమిస్తుందని, రక్తంలో ఎర్రరక్తకణముల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు, అలసట, అంటువ్యాధుల సంక్రమణ లక్షణాలు ఉంటాయని తెలిపారు. ఈ వ్యాధి నిర్ధారణ అయితే హైడ్రాక్సి యూరియా మాత్రలతో పాటుగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వడంతో పాటు, అవసరమైతే రక్తం ఎక్కించవలసి ఉంటుందన్నరు.తమ పిహెచ్చి పరిధిలో నలుగురు ఈ వ్యాధి గ్రస్తులు ఉన్నారని, వీరికి ప్రభుత్వం నుంచి పింఛన్ సైతం అందిస్తున్నారని నితీష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, ఇతర ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపారులకు అండగా ఉంటా..

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూన్ 19, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గంలో గల వ్యాపారులకు ఎటువంటి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వ్యాపారులకు భరోసా ఇచ్చారు.పలాస వ్యాపారులు గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో గౌతు శిరీషకు కలిసి తాము బెల్లం విక్రయిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు పలుమార్లు దాడులు జరిపి,నోటీసులు జారీ చేస్తున్నారని,దీని వల్ల తమ వ్యాపారాలు సన్నగిల్లడమే కాకుండా తాము స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సారా తయారీకి నల్లబెల్లం మాత్రమే వినియోగిస్తారని,తాము నల్ల బెల్లం విక్రయాలు చేపట్టకపోయినప్పటికీ అధికారులు తమపై నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమను ఆదుకోవాలని వ్యాపారులు ఎమ్మెల్యే శిరీషను కోరారు. దీనిపై స్పందించిన శిరీష ఎక్సైజ్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వ్యాపారులకు ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు.వ్యాపారులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని, వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా తమ వద్దకు వస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఎస్.ప్రసాద్, టి.సుధాకర్, కె.వెంకటరమణ, టి.తవిటిరాజు, జె.నరేష్, జె.నాగరాజు, పి.రమణ, టి.రవి, టి.విజయ్, ఎం.సత్యన్నారాయణ, పెంట కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన కొరకు ప్రతీ ఒక్కరు కృషి చెయ్యాలి



**శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా?కె. అనిత సికెల్ సెల్ ఎనీమియా బ్యానర్ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2017 నాటికి సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన కొరకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అందుకొరకు జిల్లా పరిధిలో ఉండే అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు మరియు వైద్యసిబ్బంది తమ పరిధిలోని ప్రజలందరికి ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని, అనుమానస్పద వ్యక్తులకు రక్తపరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ వ్యాధి ముఖ్యంగా ఎర్రరక్తకణములకు సంబంధించిన వ్యాధి. ఇది జన్యుపరంగా తల్లితండ్రుల నుండి సంక్రమించును. రక్తంలో ఎర్రరక్తకణముల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు, అలసట, అంటువ్యాధుల సంక్రమణ, గర్భధారణ సమయంలో సమస్యలు మొదలగు వ్యాధి లక్షణాలు ఉండును. ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు కిట్లు ప్రతీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోను, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్లోను అందుబాటులో ఉన్నవి. వ్యాధి నిర్ధారణ అయితే హైడ్రాక్సి యూరియా మాత్రలతో పాటుగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఇవ్వడంతో పాటు, అవసరమైతే రక్తం ఎక్కించవలసి ఉంటుంది. ఈ సికెల్ సెల్ ఎనీమియా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యలయము నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ ంలో డిప్యూటీ డి.ఎమ్. హెచ్.ఓ డాఎం మేరీ కాథరిన్ , ఆర్.బి.ఎస్.కె నోడల్ ఆఫీసర్ డా? వెంకట్ , రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు, పెంకి చైతన్యకుమార్, డిప్యూటీ డెమో మహంతి వెంకటేశ్వరరావు మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ ఎస్. విజయలక్ష్మి, పి. మోహిని,ఎ.ఎన్.ఎమ్. ఆశావర్కర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జడ్పీలో ముగ్గురికి కారుణ్య నియామకాలు



**శ్రీకాకుళం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఉద్యోగంలో ఉండగా మరణించిన వారి సేవలను మరచిపోలేమని వారి కుటుంబాలను ఆదుకోవడం తమ బాధ్యతని జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ అన్నారు. నూతనంగా ఉద్యోగం పొందిన వారు నిబద్ధతతో పని చేస్తూ, కార్యాలయానికి, జడ్పీకి మంచి పేరు తీసుకురావాలని ఆమె చెప్పారు. జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ, పదవీ విరమణకు ముందే మరణించిన ముగ్గురు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు సామాజిక భద్రతా పథకం కింద ఉద్యోగ నియామక పత్రాలను గురువారం మధ్యాహ్నం ఆమె జెడ్పీ బంగళాలో అందజేశారు. పదవీ విరమణకు ముందే ఉద్యోగంలో మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కారుణ్య నియామకాలను చేపట్టారు. వీరిలో రామనాథ్ పాణిగ్రాహి (గతంలో ఎస్‌ఏ, తెలుగు – జీహెచ్ఎస్ బరువ) కుమారుడు పాణిగ్రాహి సిద్దేశ్వర్ ఎంపీపీ కంచిలిలో ఆఫీస్ సబార్డినేట్‌గా నియమితులయ్యారు. అలాగే, ఆరిక (గతంలో ఓఎస్ – ఎంపీపీ భామిని) కుమార్తె బిడ్డిక మధుశ్రీ ఎంపీపీ సీతంపేటలో ఆఫీస్ సబార్డినేట్‌గా, వెంకటరమణ రావు (గతంలో జూనియర్ అసిస్టెంట్ – ఎంపీపీ బూర్జ) కుమార్తె ఇళ్ల మేఘనా ఎంపీపీ గారలో ఆఫీస్ సబార్డినేట్‌గా నియామకం పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా, డిప్యూటీ సీఈవో డి. సత్యనారాయణ, పరిపాలనాధికారి (సి-సెక్షన్) ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పరిషత్ తీసుకున్న ఈ నిర్ణయం, ఉద్యోగంలో ఉండగా మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్లయింది.

### సూపర్ టర్మ్ ప్లాన్‌ను విడుదల చేసిన

# ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్

**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ వైవిధ్యభరితమైన ఆర్థిక సేవల సంస్థ ఆదిత్య బిర్లా క్యాపిటల్ యొక్క జీవిత బీమా అనుబంధ సంస్థ ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఏబిఎస్ఎల్ఐ"), తమ ఏబిఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ ఆల్-ఇన్-వన్ ప్యూర్ ప్రొటెక్షన్ టర్మ్ ఇన్సూరెన్స్ అంతర్నిర్మిత ఆరోగ్య నిర్వహణ సేవలతో పాటు లక్ష్య-అనుసంధానిత ఆర్థిక రక్షణను అందించడానికి రూపొందించబడింది. ఈ ఆవిష్కరణ కంపెనీ కస్టమర్-ఫస్ట్ విధానాన్ని మరియు పాలసీదారుల మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడంలో దాని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఏబిఎస్ఎల్ఐ సూపర్ టర్మ్ ప్లాన్ మూడు అనుకూలీకరించిన కవరేజ్ ఎంపికల నుండి ఎంచుకోవడానికి సౌలభ్యాన్ని అందిస్తుంది: లెవల్ కవర్ పాలసీ వ్యవధి అంతటా స్థిర హామీ మొత్తాన్ని అందిస్తుంది, జీవిత బీమా చేయబడిన వ్యక్తి మరణించినప్పుడు ఒకేసారి, నెలవారీ ఆదాయం లేదా వాటి కలయికగా చెల్లించబడుతుంది. పెరుగుతున్న కవర్ బీమా మొత్తాన్ని సంవత్సరానికి 5 శాతం (సాధారణ వడ్డీ) పెంచుతుంది, కాలక్రమేణా మెరుగైన రక్షణను అందిస్తుంది. ప్రీమియం రిటర్న్‌తో లెవల్ కవర్ స్థిర మరణ ప్రయోజనాన్ని నిర్ధారిస్తుంది, అదే సమయంలో జీవిత బీమా చేయబడిన వ్యక్తి పరిపక్వత వరకు జీవించి ఉంటే చెల్లించిన మొత్తం ప్రీమియంలలో 100 శాతం తిరిగి ఇస్తుంది.

## యోగా డే సంబరాలలో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు



**పెద గంట్యాడ, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఈ నెల 21 వ తేదీన భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రపంచ యోగా దినోత్సవం విజయవంతం చేయడములో భాగముగా దేశములో అన్ని చోట్లా ప్రజలకు యోగా మీద దానివలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల మీద అవగాహన కల్పిస్తూ ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశముతో భాగముగా 75వ వార్డులో ఉన్న గౌతమ బుద్ధ యోగా అండ్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యములో పెద గంట్యాడ జీవీఎంసీ మైదానంలో కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా 75వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి పాల్గొని మన దేశానికి గర్వకారణం అయిన ప్రపంచ దేశాలు ఆచరిస్తున్న ఆరోగ్య సంజీవిని ఈ యోగా అని ప్రజలందరూ దీనిని వాడుకొని ఆరోగ్యముగా, ఆనందముగా ఉండాలని అన్నారు. యోగా గురువు బొడ్డు గిరి, యోగా ప్రమోటర్లు పిట్ట గురునాథ్ రెడ్డి, దేవాడ ఈశ్వర రెడ్డి, యోగా సభ్యులు,స్థానికులు గొందేసీ పెంటయ్య రెడ్డి,బస అప్పల రెడ్డి,నీలాపు అప్పల రెడ్డి గొందేసీ అప్పల రాజు,గోవింద, శ్రీనివాస్, పైడిరాజు, ఎల్ఐసి అప్పారావు, దొమ్మేటి సోము నాయుడు,నామాల అప్పారావు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నక్కపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మేడేటి శంకర్ నాయకత్వంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నక్కపల్లి సచివాలయం శివారు అప్పలపాయకరావుపేటలో క్రికెట్ క్రీడాకారులకు 10,000 విలువచేసే క్రికెట్ కిట్ ను శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలి అశోక్ ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి



**అక్కయ్యపాలెం, జూన్ 19, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ వివిధ హోదాలలో నూతనంగా నియమితులైన పలువురు ఈరోజు విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.వారితో కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు..అనంతరం పార్టీ నాయకులతో పార్టీ కమిటీలు నిర్మాణం కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ , తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త మొల్లిఅప్పారావు,మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ ,చింతలపూడి వెంకట రామయ్య,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**అక్కయ్యపాలెం, జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర 2025 ఏర్పాట్లు శరవేగంగా విశాఖపట్నం 2025: ఈ నెల 21వ తేదీ శనివారం జరగబోయే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 'యోగాంధ్ర 2025' కార్యక్రమాన్ని విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ రికార్డు సృష్టించే స్థాయిలో నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చర్యలు చేపట్టింది. ఈ ఏర్పాట్లను విశాఖ ఉత్తర ఎమ్మెల్యే , బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీ పెన్మెత్సా విష్ణుకుమార్ రాజు, వీఎంఆర్డీఏ చైర్మన్ శ్రీ ప్రణవ్ గోపాల్, విజయనగరం జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజేష్ వర్మ సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్న నేపథ్యంలో, విశాఖ ఆర్కే బీచ్ నుంచి విజయనగరం జిల్లా భోగాపురం వరకు 5 లక్షల మంది పాల్గొనేలా భారీ ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా 2023లో సూరత్‌లో 1.53 లక్షల మందితో సృష్టించిన గిన్నిస్ రికార్డును అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ, "యోగాంధ్ర 2025 కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య రాష్ట్రంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజల జీవనశైలిలో యోగాను భాగం చేసేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా ఉంటుంది," అన్నారు. వీఎంఆర్డీఏ చైర్మన్ శ్రీ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, "విశాఖ తీరంలో ఈ భారీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుంది. రవాణా, భద్రత, పారిశుధ్యం వంటి అన్ని అంశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం," అని తెలిపారు. విజయనగరం జిల్లా నుంచి 30 వేల మంది పాల్గొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజేష్ వర్మ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో 326 కంపార్ట్‌మెంట్లు, 6300 మంది వాలంటీర్లు, 3.5 లక్షల యోగా మ్యాట్లు, 5 లక్షల టీ-షర్టుల పంపిణీ, ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్, ఎల్ఈడీ తెరలు, భద్రతా ఏర్పాట్లు వంటి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. విజయనగరం, అల్లూరి, అనకాపల్లి, శ్రీకాకుళం జిల్లాల నుంచి 1.25 లక్షల మంది యోగ సాధకులను తరలించేందుకు 10,000 వాహనాలను సిద్ధం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం, యోగా ద్వారా ఆరోగ్యం, మానసిక శాంతిని పెంపొందించేందుకు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

## హైస్కూల్ విద్యార్థులు యోగాంధ్ర లోగో ప్రదర్శన



**ఆనందపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని తర్లువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ ఆంధ్ర లోగో విద్యార్థులు ప్రదర్శించారు. జూన్ 21న జాతీయ మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు యోగాసనాలతో భాగంగా యోగాంధ్ర లోగో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని శారీరక ఉపాధ్యాయులు (పిడి) పొన్నాడ మాధవరావు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు పి. జ్యోతి మార్గదర్శనంలో ఎంతో ఉత్తేజంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ యోగా ఆసనాలు ప్రదర్శించారు. యోగా ప్రాముఖ్యతను వివరించే బోధన సెషన్లు కూడా నిర్వహించబడ్డాయి. "యోగాతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం, శాంతియుత మనస్సు స్థితిని కలిగి ఉండటం, జీవితంలో నెగెటివ్ ఆలోచనలను తగ్గించడం సులభం అవుతుంది" అని మాధవరావు అన్నారు. జ్యోతి మాట్లాడుతూ, "యోగా అనేది భారత సంస్కృతి యొక్క మహత్తరమైన భాగం. ప్రతి విద్యార్థి రోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సిరిసహస్ర జన్మదిన వేడుకలు



**ఆనందపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేమనసులు కుదలిలో గల సుభ శ్రీ ఫంక్షన్ హాల్ నందు భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ మజ్జి శ్రీను కుమార్తె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మూడు మండలాల నాయకులు జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సహస్ర(సిరమ్మ ) మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గ ప్రజలు తన తండ్రిగారైన మజ్జి శ్రీనివాస పై ఎంతో అభిమానం చెపుతున్నారని ఇంతటి అభిమానానికి తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని ఈ నియోజకవర్గ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులుగా భావించుకుంటానని ఈ నియోజకవర్గ ఇన్చార్జిగా తన తండ్రి గాని నియమించిన జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోరాడ.వెంకటరావు మండల పార్టీ ప్రెసిడెంట్ బంక.సత్యం సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాల

## ప్రిన్సిపల్‌గా చంద్రమౌళి

**మెళియాపుట్టి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా చంద్రమౌళి బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆమదాలవలసలో ఫిజిక్స్ లెక్చరర్ గా పనిచేసి ప్రమోషన్ పై వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ప్రిన్సిపల్ పద్మావతి సరుబుజ్జిలి జూనియర్ కళాశాలకు బదిలీ పై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ చంద్రమౌళిను కళాశాల అధ్యాపకులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# మోడీ పాలనలోనే దేశాభివృద్ధి



**మెలియాపుట్టి, జూన్ 19, మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి కావడాన్ని పురస్కరించి వికసిత భారత్ సంకల్ప సభ మెలియాపుట్టి మండల కేంద్రం లోని కమలా కళ్యాణ మండపంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివిఎన్ మాధవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అత్యధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. దేశ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సేవలను వివరించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ సలాన రాఘవరావు, పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దుక్క శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎన్. రవి, పలువురు బిజెపి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధ్యం



**ఆమదాలవలస, జూన్ 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఉత్తమ విద్య అందుతుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం పుస్తకాలను, విద్యా సామాగ్రి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం వలన మెరుగైన ఫలితాలు సాధ్యపడుతున్నాయని వెల్లడించారు. పాఠశాలల్లో ఉచిత విద్యతోపాటు, ఇతర సౌకర్యాలను పూర్తిస్థాయిలో విద్యార్థులకు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్య బలోపేతం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు దృష్టి సారించి అడ్మిషన్లు పొందాలని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖలో రాష్ట్ర గవర్నర్‌కు ఆత్మీయ స్వాగతం

**జూన్ 19, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం సాయంత్రం విశాఖపట్నం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ కు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. విశాఖ ఎయిర్పోర్టులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, మేయర్ పీలా శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# పండగలా 'దువ్వాడ శ్రీధర్' పుట్టినరోజు వేడుకలు


## శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు
## తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, అభిమానులు



**పలాస, జూన్ 19, మేజర్‌న్యూస్:** పలాస పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా పలాస లోని శివాజీ నగర్ లో గల ఆయన స్వగృహంలో పండుగలా జరిగాయి. శుభాకాంక్షలు తెలిపేందుకు పలాస కు చెందిన అనేకమంది ప్రముఖులు, అభిమానులు,కార్మిక సంఘ నేతలు, యువతతో ఆయన నివాసం కోలాహలంగా మారింది.తొలుత షిరిడి సాయిబాబా మందిరంలో దువ్వాడ శ్రీధర్ మరియు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన నివాసం వద్ద కుటుంబ సభ్యులు మరియు కొందరు ప్రముఖులు,అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు అభిమానులతో దువ్వాడ శ్రీధర్ నివాసం కిక్కిరిసిపోయింది.ఈ సందర్భంగా కొందరు అభిమానులు మాట్లాడుతూ.. పలాస రాజకీయాల్లో ఎవరైనా ప్రజా ప్రతినిధులుగా నియోజకవర్గ స్థాయిలో రాణించాలంటే.. దువ్వాడ సోదరుల ఆశీస్సులు ఉంటే తప్పక విజయం సాధిస్తారని నమ్మకం ప్రజల్లో ఉందని, దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు రాజకీయాలలో కొనసాగడమే కాక నిత్యం ప్రజలతో మమేకమవుతూ.. వివిధ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సాగిస్తున్న దువ్వాడ శ్రీధర్ సేవలు పలాస ప్రజలకు అవసరమని, భవిష్యత్తులో కూడా మరిన్ని కీలక పదవులు చేపట్టాలని పలువురు ఆకాంక్షించారు. పలాస పిఏసిఎస్ అధ్యక్షుడిగా దువ్వాడ శ్రీధర్ కొనసాగిన కాలంలో రైతు బాంధవుడుగా అన్నదాతల అభిమానాన్ని చూరగొన్నారని,పిఏసిఎస్ శాశ్వత భవనానికి ఆయన హయంలోనే స్థలాన్ని సమకూర్చడం జరిగిందని కొందరు రైతు ప్రతినిధులు గుర్తు చేశారు.పలాస నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజాభిమానం చూర గొన్న నాయకుడిగా ఎదిగిన దువ్వాడ శ్రీధర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,కార్మిక సంఘ నేతలు,పలువురు ఆధ్యాత్మికవేత్తలు,జర్నలిస్టులు, అన్నదాతలు,మహిళా సంఘం నాయకురాలు బద్రి సీతమ్మ యాదవ్ తోపాటు పలాస నియోజకవర్గం నలుమూల నుంచి అభిమానులు పాల్గొన్నారు.తన పుట్టినరోజు సందర్భంగా నియోజవర్గం నలుమూలల నుంచి ఎంతో ప్రేమ, అభిమానంతో వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, అభిమానులు, అన్నదాతలు, కార్మిక సంఘ నేతలు, మహిళా సంఘాలకు, అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, తనను ఆశీర్వదించిన పెద్దలందరికీ నమస్కారాలు తెలుపుతున్నట్లు దువ్వాడ శ్రీధర్ స్పష్టం చేశారు. పలాస ప్రజలు తనపై చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదని ..త్వరలో ప్రజల దగ్గరికి వెళ్తానని దువ్వాడ శ్రీధర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# వెలగని లైట్లు.. ప్రజలకు ఇక్కట్లు

**కోటబొమ్మాళి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో సుమారు 25 రోజులుగా మూడు విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు వెలగక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్న ఈ గ్రామంలో ఊరి చివర మలుపు దగ్గర వీధిలైట్లు వెలగనందున బయటకు రావడానికి భయభ్రాంతులకు గురవు తున్నట్లు మహిళలు వాపోతున్నారు. అనలే వర్షాకాలం, దొంగల భయం



ఉన్న ఇలాంటి రోజుల్లో విద్యుత్ దీపాలు వెలగకపోతే ఏం జరుగుతుందోనని గ్రామస్తులు భయపడు తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# యోగ సాధనతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు

## – యోగా దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయండి
## – బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ



**టెక్కలి, జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ అన్నారు. ప్రధానమంత్రి పిలుపుమేరకు మండలంలోని స్థానిక సైనిక నగర్ లో ఆయన యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం వలన మానసికంగా చాలా సంతోషం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగా భాగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. తమ ఆరోగ్య సమస్యలన్నిటినీ కాపాడేది ఒక్క యోగ నేనని తెలిపారు. నెల 21న విశాఖపట్నంలో జరుగనున్న యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్నారని, ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# దోప్పర్లలో వికసిత్ భారత్ సంకల్ప సభ

## ముఖ్య అతిథిగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్




**అచ్యుతాపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలనతో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలన 11 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని దోప్పెర్ల గ్రామంలో సర్పంచ్ చిన్నారావు ఆధ్వర్యంలో వికసిత భారతదేశపు అమృతకాలం, సేవ, పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రమేష్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో దేశంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ భారతదేశం నరేంద్ర మోదీ అభివృద్ధి పరిపాలనలో 11వ స్థానం నుంచి నాలుగో స్థానంలో చేరుకుందని, రాబోయే రోజుల్లో రెండవ స్థానంలో భారతదేశం నిలబడుతుందని తెలిపారు. పదివేల నుంచి 10 కోట్ల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా రుణాలు, 40 కోట్లు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు, రైతు బంధం పథకం కింద ఏడాదికి రైతుకు 12 వేల రూపాయలు తదితర దేశం గర్వించదగ్గ ప్రణాళికలు రూపొందిస్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కిందన్నారు. పాయకరావుపేట నియోజవర్గంలో యువతకి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నట్లు తెలిపారు. బల్క్ డ్రగ్, స్టీల్ ప్లాంట్ తదితర పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని సీఎం రమేష్ అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, వికసిత భారత్ కన్వీనర్ బీవీఎస్ వర్మ, కన్వీనర్ రాజాన సన్యాసి నాయుడు మండల పార్టీ అధ్యక్షులు కె. నాయుడు బాబు గొంతిన భక్తి సాయిరాం, సర్పంచ్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## వికాసత భారత్ సాధనకు సమైక్యంగా నడుద్దాం

**–మాజీ రాజ్యసభ సభ్యులు జి. వి. ఎన్. నరసింహారావు**



**భీమునిపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** భారతదేశం వికాసిత భారత్ గా 2047 కు సాధించే లక్ష్యంతో మనందరం భాగస్వామ్యంమై సమైక్యంగా నడుద్దామని మాజీ శాసనసభ్యులు జి. వి. ఎన్. నరసింహారావు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం చిట్టివలస శ్రీ లక్ష్మి శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో భీమిలి నియోజకవర్గం కో –ఆర్డినర్ జె. వి. కైలాష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నియోజవర్గ బి. జె. పి. వికాసత్ భారత్ సంకల్ప సభలో జి. వి. ఎన్. ప్రసంగించారు. పేద కుటుంబంలో జన్మించిన ప్రధానమంత్రి పేదవాడి కష్టం కోసం అనేక పథకాలు అమలు చేశారన్నారు. అనతి కాలంలో భారతదేశాన్ని ఐదవ ఆర్థిక దేశంగా నిలబెట్టి 2047 కు భారతదేశంలో ప్రపంచంలో మొదటి దేశంగా వికాసతె భారత్ లక్ష్యం కోసం పనిచేస్తూన్నరన్నారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా జీవించే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ భారతదేశం అంటే తలెత్తి చూసే పరిస్థితిని కల్పించారన్నారు. ముఖ్యంగా మహిళలు గౌరవంగా జీవించే పరిస్థితి కల్పించేందుకు బి. జె. పి. పనిచేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ, బి. జె. పి. రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. వి. ఎన్. మాధవ్ తన ఉపన్యాసంతో కార్యకర్తలను కట్టీపడేసారు. ప్రతి ఇంట్లో నరేంద్ర మోడీ ఉన్నారంటూ అమలు చేసిన పథకాలు వివరించారు. మనిషి గర్భంలో పడినప్పటినుంచి చివరకు స్మశానానికి వెళ్ళేవరకు పథకాలు మోడీ అమలు చేసి ఆదుకుంటున్నారన్నారు. పేదవాడికి భరోసా మోడీ పాలన లో లభించిదన్నారు. యువత బి. జె. పి. లో చేరి వికాసత్ భారత్ లో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పరుశు రాం రాజు, మాజీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, కె. ఎన్. పి. చక్రవర్తి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు దోని నాగరాజు, ఏ. కేశవ రావు, కె. సునీత, కోరాడ శంకర్రావు, ఆనందపురం ప్రసాద్ పట్నాయక్, తగరపువలస పార్టీ అధ్యక్షులు చిల్ల త్రినాధ రెడ్డి, పద్మనాభం పార్టీ అధ్యక్షురాలు కె. నాగమణి, ఆనందపురం విజయ, ఎస్. సి. సెల్ సంజీవ రావు, సత్రరపు వాయునందన రావు తదితరులు పాల్గొన్నారు. భీమిలి నియోజకవర్గం కో –ఆర్డినేటర్ గా జె. వి. కైలాష్ రెడ్డి భారీ సంఖ్యలో జనంతో సభ ఏర్పాటుపై నాయకులు ఆయన్ని అభినందించి సన్మానించారు. అనంతరం 2047 నాటికీ వికాసతె భారత్ సాధనలో కష్టపడి పని చేస్తానని ప్రతిజ్ఞ అందరితో చక్రవర్తి చేయించారు.

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం



**సబ్బవరం, జూన్ 19, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో ఎండిఓ ఆఫీస్ నందు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, ఎం.డి.ఓ పి. పద్మజ, హాజరయ్యారు. ప్రతి గ్రామాల్లో ఉన్న సమస్యలపై ప్రభుత్వ అధికారులు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటం జరిగింది. అంగన్వాడి ప్రీ స్కూల్ కి సంబంధించి బుక్స్ వచ్చాయని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడి పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ఇంటర్వ్యూ లు కూడా జరిగాయని తెలియజేశారు.

## యోగంధ్రా కార్యక్రమం కోసం సమావేశం




**భీమునిపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** శనివారం ఎన్డీఏ కూటమి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 11 వ అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమం కోసం భీమిలి శాసనసభ సభ్యులుగంటా శ్రీనివాసరావు ఆదేశాలమేరకు తగరపువలస ఓల్డ్ మీసేవ సెంటర్ లో రెండవ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్న కుమారి లక్ష్మి నాయుడు మరియు జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ శనివారం ఉదయం 3 గంటలకు మన వార్డుకి కేటాయించిన బస్సులు ఆయా సచివాలయాలకు చేరుకుంటాయి. ఆ యొక్క బస్సులలో యోగాంధ్రలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరు అనగా మహిళలు, కుర్రాళ్ళు, పెద్దలు, పిల్లలు ఆ బస్సు దగ్గరకు చేరుకుని అక్కడి నుంచి మనకు నిర్ణయించిన నేర్లవలస కాలనీలో గల ప్రాంగణమునకు చేరుకొనవలెనని పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది మరియు ఆర్పీలు, వార్డులో గల మహిళలు పాల్గొన్నారు.

## యోగాంధ్రను విజయవంతం చెయ్యటం మన అందరి బాధ్యత



**పద్మనాభం, జూన్ 19, మేజర్‌న్యూస్:** పద్మనాభ మండలం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయపు రంగంలో నూతనంగా నిర్మించినటువంటి మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది. పరిశీలకులుగా ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు మరియు ఎమ్మెల్యే శ్రీధర్, గుంటూరు సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ యోగ దినోత్సవాన్ని మన రాష్ట్రం మన జిల్లాలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రపంచ స్థాయి గుర్తింపు మన విశాఖపట్నంకి ఈ ప్రపంచ యోగా దినోత్సవంతో వచ్చిందని ఆయన అన్నారు. ఈ యోగా దినోత్సవం మనకి ప్రపంచ రికార్డు కావాలని, దానికోసం మనందరం సమన్వయంతో 21న జరిగే యోగ దినోత్సవం విజయవంతం చేయాలని వారు అన్నారు. మన మండలం నుంచి సుమారు 140 బస్సులతో 2400 మంది బయలుదేరుతున్నారని ఇంకా ఎవరైనా ఉత్సాహవంతులు రావాలనుకుంటే రావచ్చునని తెలియజేశారు ప్రతి ఒక్కరికి కూడా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి బస్సులో ముగ్గురు అధికారులు నియమించబడ్డ పడ్డారని బస్సులో ప్రయాణించినప్పటి నుంచి యోగా కార్యక్రమం పూర్తయినంతవరకు కూడా వారందరికీ దగ్గరుండి అన్ని విధాలుగా సౌకర్యాలు సహాయ సహకారాలు వారు అందిస్తారని తెలియజేశారు. మన జిల్లా విశాఖపట్నంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటుందని అంతర్జాతీయ యోగా దినోత్సవం మన చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి జనసేన సమన్వయకర్త పంచకర్ల సందీప్, ఏఎంసీ చైర్మన్ కురుమల రామస్వామి నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు కె రమణ, మాజీ జెడ్పిటిసి కె దామోదర్ రావు, మాజీ టిడిపి మండల అధ్యక్షుడు కాళ్ళ నగేష్ కుమార్, కృష్ణాపురం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షులు కె వి వి సత్యనారాయణ, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు,కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి నుంచి యోగాంధ్రకు భారీ జన సమీకరణ





**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర విజయవంతానికి భీమిలి, ఆనందపురం, పద్మనాభంలలో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో మంత్రులు పి.నారాయణ, డోలా బాల వీరాంజనేయ స్వామి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యోగాంధ్ర నిర్వహణతో ఈనెల 21 న 22 ప్రపంచ రికార్డులు తిరగ రాయడం ద్వారా విశాఖకు ప్రపంచ పటంలో సమున్నత స్థానం దక్కనుందని చెప్పారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమ పర్యవేక్షణ చేస్తున్నారంటే దీని ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చన్నారు. భీమిలి నుంచి ఇచ్చిన భారీ మెజారిటీ స్థాయిలోనే యోగాంధ్ర జన సమీకరణ చేయాలని కోరారు. నియోజకవర్గంలోని 127 సచివాలయాలకు 800 బస్సులు కేటాయించారని.. 70 వేల మందిని తీసుకు రావాలని లక్ష్యంగా ఇచ్చారన్నారు. తెల్లవారు జామున సిద్ధం కావడం కష్టమే అయినప్పటికీ, ఈ కార్యక్రమానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యోన్ముఖం కావాలని సూచించారు. ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని భారతదేశం ప్రపంచానికి చాటి చెప్పిందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో గుంటూరు డీసీసీబీ చైర్మన్ ఎం. మల్లికార్జున్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, యువ నాయకుడు గంటా రవితేజ, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదరరావు, కురిమిన లీలావతి, కాళ్ల సత్యనారాయణ, బి.ఆర్.బి. నాయుడు, తాత్రాజు అప్పారావు, మీసాల సత్యనారాయణ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, సరగడ అప్పారావు, గాడు వెంకటప్పడు, డి.ఎ.ఎన్. రాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర, ఎం.పి.డి.ఓ.లు ఎం. విజయ్ కుమార్, జానకి, ఐ.అయ్యప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌కు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన నగర మేయర్



**విశాఖపట్నం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా గురువారం విశాఖ విమానాశ్రయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు.

## పాడేరు ఐటీడీఏ వద్ద ధర్నా జయప్రదం చేయండి



**చింతపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లాలో అత్యంత వెనుక బడిన పివిటిసి తెగల జీవన ప్రమా ణాలు మెరుగుపరచ డానికి పక్కా గృహాలు మంజూరు చేస్తూ ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటన చేసిన ప్రభుత్వం ఆ గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు బకాయి సొమ్ము 21 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఈనెల 27న పాడేరు ఐటిడిఏ వద్ద నిర్వ హించే ధర్నాకు పీఎం జన్మన్ లబ్ధిదారులు తరలి రావాలని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి అన్నారు.మండలంలోని చింతపల్లి పంచాయతీ డైలీ నగర్ గ్రామంలో పీఎం జన్ మన్ హౌసింగ్ లబ్ధిదారు లకు కరపత్రాలు పంచుతూ ఆయన నిరసన గళన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతం లో గృహాలు, త్రాగు నీరు రహదారులు విద్యుత్, విద్య,. వైద్యం, అనే ప్రాథమిక హక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వైఫల్యం చెందా యన్నారు. వీటిని విస్మరించి ఆదివాసి ప్రాంతం లో ఉన్న సహజ వనరులను దోచుకు పోవడంలో చూపుతున్న శ్రద్ధ ఈ పాలకులకు ఆదివాసి ప్రజల పట్ల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మంది పి వి టి జి తెగలకు కనీస వసతులు అందని ద్రాక్షగా మారాయన్నారు. నేటికీ పాడేరు ఐటీడీఏ పరిధిలో 700 గ్రామాలకు కనీస రహదారి సౌకర్యం లేక వైద్యం కోసం నేటికీ డోలిమోతలే శరణ్యం అన్నారు . ఆదివాసి గిరిజన సంఘం అనేకమార్లు నిర్వహించిన పోరాట ఫలితంగా పివిటీజీ తెగలకు పీఎం జన్ మన్ స్కీం ను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇది ఆది వాసుల విజయంగా ఆయన అభివర్ణించారు. 18 .753 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 21 కోట్ల బకాయి సొమ్ము వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో సుమారు 28,570 వేలమంది పివిటిజీ లకు ఇల్లు మంజూరు చేశారని, ఒక్కొక్క రికి రూ.3. 39 లక్షల రూపాయలు ప్రభుత్వమే కేటాయించిందన్నారు. కానీ పెరుగు తున్న ధరలకనుగుణంగా ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు పెంచకపోవడంతో పివిటిజీ తెగలు తీవ్రంగా అప్పుల పాలయ్యా రన్నారు. ఇల్లు నిర్మాణ బకాయి సొమ్ము రూ. 21 కోట్లు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల ఇల్లు నిర్మాణా లు మధ్యస్థంగా నిలిచిపోయాయ న్నారు. వర్షాలకు, చలి తీవ్రతకు లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నా రన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి సొమ్ము ను వెంటనే చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో ఈనెల 27న పాడేరు ఐటిఐ వద్ద ధర్నాకు వేలాదిమంది పీఎం జన్ మన్ లబ్ధిదారులు తరలి రావాలని ఆదివాసి గిరిజన సంఘం పిలుపునిస్తుందన్నారు .అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలని 10 లక్షల రూపాయలకు ఇల్లు నిర్మాణం కాస్ట్ పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది.

## దివ్యాంగుల వాలీబాల్ పోటీలలో ఆంధ్రకు తృతీయ స్థానం



**రావికమతం, జూన్ 19, మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి దివ్యాంగుల వాలీబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కు తృతీయ స్థానం లభించిందని మేడివాడ ప్రత్యేక ఉపాధ్యాయుడు బి. మహాలక్ష్మి నాయుడు తెలిపారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో దివ్యాంగుల జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు ఈనెల 15 నుంచి 18 వ తేదీతో ముగిశాయి ఈ పోటీలలో . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టులో రావికమతం మండలం చినపాచిల కు చెందిన అప్పికొండ గణేష్ పాల్గొన్న విషయం తెలిసిందే. గణేష్ పాల్గొన్న జట్టు కాంస్య పతకం కైవసం చేసుకోవడంతో రావికమతం మండలంతోపాటు చిన పాచిల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## యోగాంధ్ర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ కుమార్



**అచ్చుతాపురం, జూన్ 19, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సాగర తీరాన దాదాపు 5 లక్షల మందితో యోగా మహోత్సవాన్ని విశాఖ వేదికగా నిర్వహించబోనున్నారు. దేశ ప్రధాన నరేంద్ర మోడీ పాల్గొనే ఈ యోగ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదయ్యే విధంగా ఐదు లక్షల మందితో యోగ నిర్వహించడం జరుగుతుంది. ఒక్క విశాఖపట్నంలోనే ఐదు లక్షల మంది యోగ కార్యక్రమంలో పాల్గొననుండగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్లమంది 21వ తారీఖున యోగ చేయబోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నమోదయ విధంగా 5 లక్షల మందితో యోగ కార్యక్రమం నిర్వహించబోతున్న.యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక టీ షర్ట్, వాటర్ బాటిల్, బిస్కెట్ ప్యాకెట్, ఇచ్చి వారిని తిరిగి మళ్ళీ సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.. ఆయన అన్నారు...

## ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న భారత్

**– అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్**



**పాయకరావుపేట, జూన్ 19, మేజర్‌న్యూస్:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనతో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని పి.ఎల్.పురం గ్రామంలో వికసిత భారతదేశపు అమృతకాలం, సేవ, పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రమేష్ మాట్లాడుతూ 60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో దేశంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ భారతదేశం నరేంద్ర మోడీ అభివృద్ధి పరిపాలనలో 11వ స్థానం నుంచి నాలుగో స్థానంలో చేరుకుందని, రాబోయే రోజుల్లో రెండవ స్థానంలో భారతదేశం నిలబడుతుందని తెలిపారు. పదివేల నుంచి 10 కోట్ల రూపాయల వరకు బ్యాంకుల ద్వారా రుణాలు, 40 కోట్లు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు, రైతు బంధం పథకం కింద ఏడాదికి రైతుకు 12 వేల రూపాయలు తదితర దేశం గర్వించదగ్గ ప్రణాళికలు రూపొందిస్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. పాయకరావుపేట నియోజవర్గంలో యువతకి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నట్లు తెలిపారు. బల్క్ డ్రగ్, స్టీల్ ప్లాంట్ తదితర పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని సీఎం రమేష్ అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, తోట నగేష్, సర్పంచ్ పడాల సోమన్న దొర, ఎంపీటీసీ నాగం వెంకటరత్నం, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, వికసిత భారత్ కన్వీనర్ బీవీఎస్ వర్మ, కో- కన్వీనర్ డాక్టర్ బొల్లవరపు రత్న భరత్, పాకలపాటి రవి రాజు, బిజెపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, మండల అధ్యక్షులు మంచాల గాంధీ, పట్టణ అధ్యక్షులు కువల కుమార్, వెలగా సుధాకర్, వేముల వెంకటేశ్వరరావు, కోనే రంగయ్య స్వామి, నారపురెడ్డి పద్మావతి, గీసాల పద్మావతి, దేవాది మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మునిడిపల్లిలో కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**దేవరాపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని మునిడిపల్లి గ్రామంలో గురువారం స్థానిక వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నం ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు, ఆపరేషన్ చేయించుకున్న వారిని గుర్తించారు. వీరందరిని దగ్గరుండి వైఎస్ఆర్సిపి పెద్దలు నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి కంటి వైద్య శిబిరానికి సహకరించారు.ఈ కార్యక్రమంలో మతాల నానాజీ, బొడ్డు పెద అప్పారావు, బొడ్డు నారాయణమూర్తి, మతాల వెంకి నాయుడు ( మాస్టారు), కూనరెడ్డి శివకుమార్, గొర్లె నాయుడు బాబు, రెడ్డి మహేష్, రెడ్డి గణేష్, రాయి సింహాద్రిప్పుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బండారు జన్మదిన వేడుకలు



**కె.కోటపాడు, జూన్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పుట్టినరోజు సందర్భంగా గురువారం ఇక్కడి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు బర్త్ డే ను ఘనంగా చేశారు.బండారు బర్త్ డే కేక్ ను నాయకులు కట్ చేశారు. అనంతరం స్థానిక 50పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాయకులు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, నాయకులు సబ్బవరపు రామునాయుడు, పూడి నారాయణమూర్తి, పూడి శ్రీను, దాడి ఎరుకునాయుడు, బొడ్డు అక్కునాయుడు, డోకల నరసింహమూర్తి, బండారు నరసింహనాయుడు,బండారు దేముడుబాబు వంటాకు శ్రీను,జామి శ్రావణ్, బండారు గంగునాయుడు, కూండ్రపు రామకృష్ణ, నారెం తాతబాబు, కంచిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గండిపడాల రాములమ్మ ఆకస్మిక మృతి



**దేవరాపల్లి, జూన్ 19, మేజర్‌న్యూస్:** మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దేవరాపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ గండిపడాల అప్పలరాజు తల్లి గండిపడాల రాములమ్మ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. మరణ వార్త విన్న పలు రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అప్పలరాజు స్వగృహం వద్దకు వచ్చి రాములమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతిక కాయంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించి, వారి కుటుంబ సభ్యులును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు వరదపురెడ్డి లలితానాయుడు ,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షులు కోటాన వెంకటరమణ, రాష్ట్ర మాజీ కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, గొర్లె సన్యాసినాయుడు (ఫాస్ట్ ఫుడ్), దీవి శంకర్, సబ్బవరపు మాలిబాబు తదితరులు ఉన్నారు.